తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
మంగళవారం
26 మే 2026
పేజీలు : 8

# భగ్గుమంటున్న నిత్యావసరాలు.. సామాన్యుడిపై మోత!

- కూరగాయలు, కిరాణా రేట్ల పెరుగుదలతో సామాన్యుడి జీవనం కష్టాల్లో
- కూరగాయల ధరల కడగండ్లు.. సామాన్యుడి నడుము విరిగే పరిస్థితి
- కొనలేని దశ.. తినలేని పరిస్థితి..!!
- ఎగబాకిన రేట్లు.. సాధారణ కుటుంబాలపై మోత భారం
- ఆర్థిక ఒత్తిడితో అల్లాడుతున్న జనాలు.. సంతల్లో నిశ్శబ్దం
- ధరల నియంత్రణలో ప్రభుత్వ యంత్రాంగం విఫలమా..?



**బాన్సువాడ మే 25 (జనంసాక్షి)**

బాన్సువాడ ప్రస్తుతం నిత్యావసర వస్తువుల ధరలు అమాంతం పెరగడంతో సామాన్య ప్రజల జీవనం తీవ్ర ఇబ్బందులకు గురవుతోంది. ముఖ్యంగా కూరగాయలు, కిరాణా సరుకుల ధరలు రోజురోజుకూ పెరుగుతుండటంతో కుటుంబ ఖర్చులు నియంత్రణలో లేకుండా పోతున్నాయి. మార్కెట్‌కు వెళ్లే వినియోగదారులు ఏం కొనాలి, ఏం వదులుకోవాలనే పరిస్థితిని ఎదుర్కొంటున్నారు.

కూరగాయల ధరలు విపరీతంగా పెరగడంతో రోజువారీ కూలీలు, తక్కువ ఆదాయ వర్గాల ప్రజలు తీవ్ర ఆర్థిక భారాన్ని మోస్తున్నారు. ఒకరోజుకి సరిపడా కూరగాయలు కొనాలంటే రూ.300 నుండి రూ.500 వరకు ఖర్చవుతుండగా, గతంలో వంద రూపాయలతోనే చాలావరకు సరుకులు దొరికే పరిస్థితి ఇప్పుడు కనిపించటం లేదు. ఇక కిరాణా సరుకుల పరిస్థితి కూడా ఇదే విధంగా ఉంది. కందిపప్పు, మినపప్పు, పెసరపప్పు వంటి దినుసుల ధరలు గణనీయంగా పెరిగాయి. వంటనూనెలు, ఇతర అవసర సరుకుల ధరలు కూడా పెరగడంతో కుటుంబాలపై అదనపు భారం పడుతోంది. ఈ ప్రభావంతో చిన్నచిన్న కిరాణా దుకాణాలు కూడా అమ్మకాల లోటుతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ధరల పెరుగుదలకు వర్షాభావం, సాగు తగ్గుదల వంటి కారణాలు ప్రధానంగా కనిపిస్తున్నాయి. స్థానికంగా ఉత్పత్తి తగ్గిపోవడంతో ఇతర ప్రాంతాల నుంచి సరుకులు తెప్పించాల్సిన పరిస్థితి ఏర్పడింది. మరోవైపు హోల్సేల్ వ్యాపారులు ధరలు పెంచడం కూడా పరిస్థితిని మరింత విషమం చేస్తోంది. ధరలు అధికంగా ఉండటంతో వారాంతపు సంతలు కూడా వెలవెలబోతున్నాయి. వినియోగదారుల రాక తగ్గిపోవడంతో ఫుట్‌పాత్ వ్యాపారులు, చిన్న వ్యాపారులు నష్టాల్లో ఉన్నారు. ఆకుకూరలు, పచ్చిమసాలా ధరలు కూడా పెరగడంతో ప్రజలు కొనుగోలు చేయడానికి వెనుకంజ వేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ధరల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. ఉత్పత్తిదారులు, హోల్సేల్ వ్యాపారులతో చర్చలు జరిపి ధరలను అదుపులోకి తీసుకురావాలని, సామాన్యుడిపై పడుతున్న ఆర్థిక భారాన్ని తగ్గించే చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# సింగరేణి అభివృద్ధి..కార్మికుల సంక్షేమంపై ప్రభుత్వం సమీక్ష

- అతిత్వరలో ప్రారంభించనున్న 14 ఓపెన్‌కాస్టు ప్రాజెక్టులు..
- సమీక్ష సమావేశంలో మంత్రుల వెల్లడి..



**గోదావరిఖని, జనంసాక్షి:**

సింగరేణి సంస్థ అభివృద్ధి, కార్మికుల సంక్షేమం, భవిష్యత్ ఉద్యోగ అవకాశాలపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక సమీక్ష సమావేశం నిర్వహించింది. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో ఈ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మంత్రి శ్రీధర్‌బాబు, మంత్రి సీతక్క, సింగరేణి పరిధిలోని ప్రజాప్రతినిధులు, సింగరేణి సీఎండీ, డైరెక్టర్లు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ డాక్టర్ బి.జనక్‌ప్రసాద్ సమావేశంలో పాల్గొని సింగరేణి కార్మికులకు సంబంధించిన పలు కీలక అంశాలను ప్రస్తావించారు. ముఖ్యంగా మెడికల్ బోర్డు ఏర్పాటు, మారుపేర్ల మార్పులు, పెర్క్స్‌పై ఐటీ మాఫీ, సొంత ఇంటి పథకం వంటి హామీల అమలుపై ప్రభుత్వం యాజమాన్యానికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్టు తెలిపారు. అలాగే రానున్న రోజుల్లో ప్రారంభంకానున్న నూతన బొగ్గు గనులను ఎట్టి పరిస్థితుల్లోనూ త్వరితగతిన ప్రారంభించి, స్థానిక యువతకు విస్తృత స్థాయిలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డాక్టర్ జనక్‌ప్రసాద్ కోరారు.

**ప్రారంభంకానున్న గనులు :**

ఆర్‌జీ ఓసీపీ-1 ఫేజ్-3, జీడీకే.10ఓసీపీ, వీకే ఓసీపీ, నైనీ కోల్ మైన్స్, జేకే ఓసీపీ,గోలెటి ఓసీపీ, అమల్‌గామేషన్ ఆఫ్ జీడీకే కోల్ మైన్ ఆర్‌జీ-3, జీడీకే.11ఓసీపీ, ఎంవీకే ఓసీపీ,కేటీకే ఓసీపీ-2 అండర్‌గ్రౌండ్ సెక్షన్, పీవీఎన్ఆర్ ఓసీపీ, ఆర్‌కేపీ ఫేజ్-2, ఆర్‌కే.ఓసీపీ-5 అండ్ ఆర్‌కే-6 ఓసీపీ, కేపీయూజీ ఓసీపీ, ఆర్‌కే.7 అండ్ ఎన్‌టీ ఓసీపీ ప్రారంభంకానున్నాయని సమావేశం నిర్ణయించింది. సింగరేణి సంస్థను మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లడంతో పాటు కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని సమావేశంలో నేతలు స్పష్టం చేస్తూ సింగరేణి కార్మికులకు సంబంధించిన హామీలు అమలు చేయాలని యాజమాన్యాన్ని సూచించిన మంత్రులు.

# ప్రజావాణిలో 138 దరఖాస్తులు

## కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి ప్రతినిధి, మే 25 (జనంసాక్షి)**

ప్రతి సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి 138 దరఖాస్తులు స్వీకరించినట్లు ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా జిల్లా అధికారుల దృష్టికి తీసుకువచ్చి వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అందిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు ఇస్తూ, సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజావాణికి వచ్చిన అర్జీలలో భూ సమస్యలు, పింఛన్లు, ఉపాధి, ధాన్యం కొనుగోళ్లు, కుటుంబ సమస్యలు, సంక్షేమ పథకాలకు సంబంధించిన వినతులు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు విక్టర్ , ఎన్వీ గిరి, బాన్సువాడ, ఎల్లారెడ్డి ఆర్డీవోలు, జడ్పీ సీఈవో చందర్, జిల్లా అధికారులు, వివిధ శాఖల అధికారులు , తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ తోడ్పాటును సద్వినియోగం చేసుకోవాలి

## అద్దె బస్సుల పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి,పాల్గొన్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మే 25 జనంసాక్షి :**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తోందని ప్రభుత్వ సలహాదారు, బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డి అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే మహోన్నత సంకల్పంతో మహిళల అభ్యున్నతి కోసం విస్తృత కార్యక్రమాలను అమలు చేస్తోందని గుర్తు చేశారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మహిళా సంక్షేమ వారోత్సవాన్ని పురస్కరించుకుని మండల మహిళా సమాఖ్యలకు ప్రభుత్వం కేటాయించిన ఆర్టీసీ అద్దె బస్సులను వారికి అందజేశారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి జెండా ఊపి బస్సులను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, మహిళల అభ్యున్నతి కోసం ప్రభుత్వం విరివిగా రుణాలు



అందించడమే కాకుండా సోలార్ విద్యుత్ ప్లాంట్లు, పెట్రోల్ బంకులు, ఆర్టీసీ అద్దె బస్సులు, స్కూల్ యూనిఫాంల స్టిచింగ్, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ వంటి ద్వారా మహిళల ఆర్థిక ప్రగతికి తోడ్పాటును అందిస్తోందని గుర్తు చేశారు. ఇందిరమ్మ ఇళ్లను, రేషన్ కార్డులను కూడా మహిళల పేరిట మంజూరు చేస్తోందని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండున్నర సంవత్సరాల స్వల్ప కాలంలోనే కేవలం నిజామాబాద్ జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల పరిధిలోని మహిళా స్వయం సహాయక సంఘాలకు.రూ. 1100 కోట్ల ఆర్థిక సహాయం అందించడం జరిగిందని తెలిపారు. కేవలం మహిళలు అనే కాకుండా అన్ని వర్గాల వారి అభ్యున్నతికి కృషి చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు ప్రతిపక్షాలకు ఎంతమాత్రం లేదన్నారు. ప్రజలు కూడా వాస్తవాలను గమనించాలని, సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు పెద్దపీట వేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని కోరారు. మిగతా 2లో



# ఎల్లమ్మ జాతర ఏర్పాట్ల పరిశీలన

**○కందికట్కూర్‌లో 27, 28 తేదీల్లో మహాజాతర..**
**○భక్తుల రద్దీ దృష్ట్యా భద్రతా చర్యలు..**
**○రూరల్ సీఐ నాగేశ్వర్ రావు..**
**○మద్యం మత్తులో వాహనాలు నడిపితే కఠిన చర్యలు..**

**ఇల్లంతకుంట మే 25(జనంసాక్షి)**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం కందికట్కూర్ గ్రామంలో ఈ నెల 27, 28 తేదీలలో జరగనున్న రేణుక ఎల్లమ్మ మహా జాతర ఏర్పాట్లను సోమవారం సిరిసిల్ల రూరల్ సీఐ నాగేశ్వర్ రావు పరిశీలించారు. స్థానిక ఎస్ఐ అశోక్‌తో కలిసి అమ్మవారిని దర్శించుకున్న ఆయన.. జాతర నిర్వహణ, బందోబస్తుపై ఆలయ నిర్వాహకులతో చర్చించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. జాతరలో భక్తుల రద్దీ అధికంగా ఉండే అవకాశం ఉన్నందున కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ముఖ్యంగా జాతర సమయంలో డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలు నడపవద్దని హెచ్చరించారు. నిరంతరం డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తామని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. భక్తులు పోలీసులకు సహకరించి జాతరను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టెంపుల్ నిర్వాహకులు కంది రాజిరెడ్డి, కంది శ్రీనివాస్ రెడ్డి, కంది లింగారెడ్డి, గుర్రం వెంకట్రామిరెడ్డి తదితరులు పాల్గొగోన్నారు.

## అంకుషాపూర్ గ్రామంలో గాలి దుమారానికి నే లమట్టమైన ఇండ్లు

**తహసిల్దార్,కలెక్టర్ లు తక్షణమే సహాయం చేసి ఆదుకోవాలి..**
**తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాము..**

**జమ్మికుంట, మే 25 (జనంసాక్షి):**





జమ్మికుంట మండలంలోని అంకుషాపూర్ గ్రామంలో సోమవారం మధ్యాహ్నం సుమారు 3:30 గంటల ప్రాంతంలో భారీ ఎత్తున గాలి దుమారం రాగా ఇండ్లు మొత్తం నేలమట్టమైనట్టు తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాము తెలిపారు. ఇట్టి విషయంపై జమ్మికుంట తహసిల్దార్ అలాగే జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి ఇండ్లు కూలి నష్టపోయిన బాధితులకు తక్షణమే సాయం చేసి ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం నాయకులు చెల్పూరి రాము ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరము పరిష్కరించాలి

## ప్రజావాణికి 177 ఫిర్యాదులు

**నిజామాబాద్ అర్బన్ మే 25 జనంసాక్షి**

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 177 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్లు కిరణ్ కుమార్, వి.భుజంగరావుతో పాటు ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, డీఆర్ఓ బి.గీత, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీపీఓ శ్రీనివాస్ రావులకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్లు కిరణ్ కుమార్, భుజంగరావు అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం విఫలమైంది

**రైతు గోస బీజేపీ భరోసా యాత్రలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్**



**నిజామాబాద్ అర్బన్ మే 25జనంసాక్షి :**

ఇందూరు: ధాన్యం కొలుగోలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. బీజేపీ ఆధ్వర్యంలో చేపట్టిన " రైతు గోస బీజేపీ భరోసా" కార్యక్రమంలో భాగంగా సోమవారం వికారాబాద్ జిల్లా కులకచర్ల మార్కెట్ కమిటీ, గజ్వేల్ ధాన్యం కేంద్రాలను రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు, ఎంపీలు, సహచర ఎమ్మెల్యేలతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...45 రోజులు దాటినా గన్నీ బస్తాలు ఇవ్వకుండా , కాంటా పెట్టకుండా, కొన్ని చోట్ల తూకం వేసినా బస్తాలను తరలించేందుకు లారీలు లేకపోవడంతో తీవ్రమైన ఇబ్బందులు ఎదురుకుంటున్నారన్నారు. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు వరంగల్ సభలో రాహూల్‌గాంధీ రైతు డిక్లరేషన్ పేర అనేక హామీలు ఇచ్చి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. డిక్లరేషన్ పేరుతో హామీలిచ్చి అమ లు చేయని రైతు ద్రోహి సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. దేశానికి అన్నంపెట్టే రైతును కాంగ్రెస్ పార్టీ నిలువునా మోసం చేస్తుందని ఆరోపించారు. మొక్కజొన్న పండించిన రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా మారిందనీ చెప్పారు. రైతుల కష్టాలను పరిష్కరించాల్సిన ప్రభుత్వ పెద్దలు ఏసీ గదులకు పరిమితం అయ్యారని ఆరోపించారు.

## ప్రభుత్వ తోడ్పాటును సద్వినియోగం చేసుకోవాలి

మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు తమ పిల్లల చక్కటి భవిష్యత్తు కోసం అన్ని వసతులు, నాణ్యమైన విద్యను అందిస్తున్న ప్రభుత్వ బడులలో చేర్పించాలని, ప్రభుత్వ ఆసుపత్రుల సేవలను వినియోగించుకోవాలని, తద్వారా అనవసర ఆర్థిక దుబారాను నివారించుకోవాలని హితవు పలికారు. అదేవిధంగా ప్రజలకు ఆరోగ్యాల పరిరక్షణకు దోహదపడే ఆహార ఉత్పత్తులను తయారు చేయాలని సూచించారు.కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, మహిళల గౌరవాన్ని మరింతగా ఇనుమడింపజేసేలా ప్రభుత్వం విస్తృత స్థాయిలో కార్యక్రమాలు అమలు చేస్తోందని గుర్తు చేశారు. ఇందులో భాగంగానే జిల్లాకు 18 అద్దె బస్సులను కేటాయించిందని తెలిపారు. అద్దె బస్సుల నిర్వహణను పక్కాగా పర్యవేక్షణ జరపాలని సమాఖ్య ప్రతినిధులకు సూచించారు. మహిళా స్వయం సహాయక సంఘాలకు నిజామాబాద్ జిల్లాలోనే అత్యధికంగా వడ్డీ లేని రుణాలను ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న తోడ్పాటును పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సరికొత్త ఆలోచనలతో ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తే వ్యాపార పరంగా అద్భుత విజయాలు సాధించవచ్చని అన్నారు. నిజామాబాద్ నగరంలో కలెక్టరేట్ కు ఆనుకుని అన్ని హంగులతో నూతనంగా నిర్మించిన ఇందిరా మహిళా శక్తి భవనం త్వరలోనే అందుబాటులోకి రానుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, డాక్టర్ కవితా రెడ్డి, అదనపు కలెక్టర్ భుజంగరావు, డీఆర్డీఏ సాయన్న, ఆర్టీసీ ఆర్ఎం జ్యోత్స్న, నిజామాబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నగేష్ రెడ్డి, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు హేమలత, మండల మహిళా సమాఖ్యల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మ నియోజకవర్గ కమిటీ చేర్మెన్ ను సన్మానించిన' కాంపల్లి '

**ముస్తాబాద్ మే 25 (జనం సాక్షి)**

ముస్తాబాద్ మండలం నామాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజన్న సిరిసిల్ల ఆత్మ కమిటీ చేర్మెన్ గా నియమితులు కొండం రాజిరెడ్డి ని కాంగ్రెస్ నాయకులు, మండల అంబేద్కర్ సంఘము అధ్యక్షులు కాంపెల్లి శ్రీనివాస్ ముస్తాబాద్ మండల కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ కార్యలయం లో శాలువా తో సత్కారించి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు సుపరిచితులుగా అందరి మన్ననలు పొందిన కొండం రాజిరెడ్డి ఆత్మ కమిటీ చైర్మన్ గా కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి నియమించడం పట్ల వారికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని ఆత్మ కమిటీ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన రాజిరెడ్డి కి అభినందనలు తెలియజేస్తున్నామని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డీ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గజ్జెల రాజు,కాంగ్రెస్ నాయకులు ఉచిడి బాల్ రెడ్డీ తదితరులు పాల్గొన్నారు



## సర్దార్ సత్రం అక్రమ నిర్మాణాలపై ప్రజావాణిలో ఫిర్యాదు

25 జగిత్యాల జిల్లా క్రైమ్




జగిత్యాల జిల్లా కేంద్రంలోని సర్దార్ సత్రం ఆక్రమణకు పలు నిర్మాణాలు జరుగుతున్నట్లు జిల్లా సమీకృత భవనాల సముదాయంలోని ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఎమ్మార్పీఎస్ జగిత్యాల జిల్లా కమిటీ బృందం ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు. గతంలో అన్ని కులాల నుండి కొంత సొమ్మును జమచేసి కొనుగోలు చేశారని ప్రస్తుతం పలువురు నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణ పనులు చేపడుతున్నారని అట్టి వారిపై తగు చర్యలు తీసుకోవాలని వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జగిత్యాల జిల్లా కమిటీ సభ్యులు బెజ్జంకి సతీష్, కిషన్, అంజన్ కుమార్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## మల్లాపూర్, మాన్వాడ, కొత్తపేటలో సువీన్ యాదవ్‌కు సన్మానం

**బోయిన్ పల్లి మే 25 (జనంసాక్షి)**



బోయినిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన కొమ్మనబోయిన సువీన్ యాదవ్‌కు మల్లాపూర్, మాన్వాడ, కొత్తపేట గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మానం చేశారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆశీస్సులతో బాధ్యతలు చేపట్టిన ఆయనకు శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామిడి శ్రీనివాస్, కార్పొరేటర్ నర్సింగం పాల్గొన్నారు. సువీన్ యాదవ్ నాయకత్వంలో మండల కాంగ్రెస్ మరింత బలోపేతం అవుతుందని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. సువీన్ యాదవ్ మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానన్నారు.

# రైతు ముసుగులో మట్టి మధ్యవర్తుల దందా..!

*○ సీజ్ చేస్తున్న ఆగని మట్టి దందా ○ అధికారులు చొరవ తీసుకుంటే ప్రభుత్వానికి ఆదాయం*







**ఆర్మూర్,మే 25 (జనంసాక్షి):**
ఒకటి కాదు..రెండు కాదు.. వందల కొద్ది లారీలు జిల్లా వ్యాప్తంగా పగలు రాత్రి తేడా లేకుండా ప్రకృతి సహజ బంగారు మట్టి సంపదను మట్టి మధ్యవర్తులు కొల్లగొడుతున్నారు. అటు రైతుల నుండి దోచుకుంటూనే ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చకుండా వారి జేబుల్లోకి ధనార్జన చేస్తున్నారు. ఆర్మూర్ నియోజకవర్గంలోని నందిపేట్ మండల పరిధిలోని పంచగూడ, అన్నారం, కొండూరు ఎస్సారెస్పీ ప్రాంతాల్లో అధిక లోడుతో నల్ల మట్టి తరలిస్తున్నారు. గ్రామాలలోని విడిసిలను మచ్చిక చేసుకుని రూ.2 వేలు రోజువారీగా చెల్లిస్తూ ధనార్జనే ధ్యేయంగా పని కానిస్తున్నారు.జిల్లాలోని, జిల్లా ఏల్లలు దాటి సుదూర ప్రాంతాలకు సైతం ఓవర్ లోడ్ తో లారీలను సమకూర్చి మట్టిని చేరవేస్తున్నారు. గత నెల క్రితం ఆర్మూర్ సబ్ కలెక్టర్ ఆదేశాల మేరకు ఎస్సారెస్పీ ప్రాంతం నుంచి అధిక లోడ్ తో నల్లమట్టి తరలిస్తున్న పది లారీలను అధికారులు పట్టుకున్నారు.అలాగే రెండు రోజుల ముందు రాత్రి వేళలో నల్ల మట్టిని తరలిస్తున్న నాలుగు లారీలను సీట్ చేశారు. క్యూఆర్ కోడ్ ఆధారంగా ఏ ప్రాంతనికి,ఏ రైతుకు,ఎంత మట్టి అవసరం ఉందో వారి రైతులు వివరాలను పొందుపరుస్తూ మట్టిని తరలిస్తున్నారని అధికారులు చెబుతున్నారు. వాస్తవానికి పట్టా పాస్ బుక్ ఏదైనా రైతుది మధ్యవర్తులు తీసుకువచ్చి తమ మట్టి దందాను సుగమం చేసుకోవచ్చు.క్యూఆర్ కోడ్ అంటూ కొత్త టెక్నాలజీతో మట్టి దందాను అరికట్టేందుకు చేస్తున్న పట్టా పాస్ బుక్ దారు సమర్పించిన సంబంధిత పట్టా భూమిలోకి నల్ల మట్టి వెళ్తుందా లేదా అనేది అధికారులు ఆలోచించడం లేదు.నిజానికి మట్టి రైతుకు అవసరమైతే చలాన్ రూపంలో ప్రభుత్వానికి కొంత రుసుము చెల్లించి అధి కారులను సమన్వయం చేస్తూ మధ్యవర్తులను అరికట్టిరైతులకుమేలు చేయాలని పలువురు అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు.

**ఎవరి అండదండలతో..**
వేసవికాలం రాగానే పలు రాష్ట్రాల నుండి భారీ వాహనాలను లీజుకు తెచ్చి ప్రతి సంవత్సరం పండుగల సీజన్ మట్టి వ్యాపారం చేసి కోట్లు గడిస్తున్నారు.సీఎం రేవంత్ రెడ్డి నుండి ఎమ్మెల్యే దాకా మట్టి దందాలో మధ్యవర్తులు అందర్నీ బదనాం చేస్తున్నట్లు తెలుస్తుంది.అగ్ర నాయకుల ప్రమేయం లేకుండా నల్ల మట్టి ఇంత దర్జాగా జరుగుతుందా అని ప్రజలు చర్చించుకుంటున్నారు. చేసేది మట్టి వ్యాపారం..చెప్పేవి శ్రీరంగ నీతులు అంటూ పలువురు బాహాటంగా చెప్పుకుంటున్నారు. ప్రధానంగా మధ్యవర్తుల కట్టడిని అరికట్టే విధంగా ప్రభుత్వాలు ఆ దిశగా అడుగులు వేయాలని పలువురు కోరుతున్నారు.



## మైనారిటీ సేల్ జిల్లా చైర్మన్ నగర చైర్మన్ పదవుల దరఖాస్తుల స్వీకరణ

**నిజామాబాద్ సిటీ మే 25: జనంసాక్షి**
సోమవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మైనారిటీ సెల్ జిల్లా అబ్జర్వర్ మొహమ్మెద్ మోయిన్ ఆధ్వర్యంలో మైనారిటీ సెల్ జిల్లా చైర్మన్ మరియు నగర చైర్మన్ పదవుల గురించి ఆశావహుల దగ్గర నుండి దరఖాస్తు ఫారాలను తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మొహమ్మెద్ మోయిన్ తో పాటుగా అర్బన్ డిసిసి అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ దరఖాస్తులు వచ్చిన వాటినుండి అర్హులని మాత్రమే ఎంపిక చేసి జిల్లా, నగర చైర్మన్ గా అవకాశం కల్పించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని అన్ని నియాజకవర్గాల నుండి డివిజన్ల నుండి దరఖాస్తులు వస్తున్నాయని సరైన వారిని గుర్తించి ఎంపిక చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విపుల్ గౌడ్, కార్పొరేటర్ మనోహర్, నయీమ్, ఒబేద్, నవాజ్, అసద్, హర్షద్,ఖయ్యూమ్, జాఫర్, అద్నాన్ తదితరులు పాల్గొన్నారు.



## భిక్కనూరులో వేసవికాలం శిక్షణ శిబిరం విజయవంతం

### మండలంలో పి.ఎం.శ్రీ పథకం కింద ఒకే పాఠశాల

**భిక్కనూరు మే 25 (జనం సాక్షి మండల ప్రతినిధి)**
పీఎం శ్రీ పథకం కింద నిర్వహిస్తున్న వేసవికాలం ప్రత్యేక శిక్షణ శిబిరాలు కామారెడ్డి జిల్లాలో విజయవంతంగా సోమవారంతో ముగిసాయి. రాష్ట్రవ్యాప్తంగా ఎంపికైన 761 పాఠశాలల్లో భాగంగా, కామారెడ్డి జిల్లాలోని 28 పీఎం శ్రీ ఉన్నత పాఠశాలలు, ఆదర్శ పాఠశాలల్లో ఈకార్యక్రమాలు నిర్వహించబడ్డాయి,అందులో భాగంగా భిక్కనూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఈ నెల 11వ తేదీ నుండి సోమవారం 25వ తేదీ వరకు 15 రోజుల పాటు వేసవికాలం శిక్షణ తరగతులు విజయవంతంగా నిర్వహించారు.ఈ శిబిరంలో సుమారు 120 మంది విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొని యోగ, కరాటే, చెస్, ఇండోర్ గేమ్స్, టైలరింగ్, డిజైనింగ్ అల్లికలు, కంప్యూటర్ ల్యాబ్ శిక్షణ తదితర రంగాల్లో ప్రత్యేక శిక్షణ పొందారు. ప్రతిరోజూ ఉదయం 8:30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు శిక్షణ తరగతులు నిర్వహించగా, విద్యార్థులకు ఉదయం 10:30 గంటలకు పాఠశాల తరపున అల్పాహార వసతి కల్పించారు.ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంలో కంప్యూటర్ శిక్షణ దేవి, కరాటే యోగ శిక్షణకు శ్రీకాంత్, కుట్టు మిషన్ అల్లికలకు సునీత, ఇండోర్ గేమ్స్ సత్యనారాయణ,సిబ్బంది సంపత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు,మండల విద్యాధికారి ఆర్.రాజగంగారెడ్డి కీలక పాత్ర పోషించారు. సోమవారంతో ఈ వేసవికాలం శిక్షణ శిబిరం ముగిసింది.



## ఆధారాలతో సహా అయ్యప్ప గుడికి వస్తాం!!! మీరు రండి!!

### బిఆర్ఎస్ పార్టీ నాయకుల సవాల్

**సుల్తానాబాద్,మే 25(జనంసాక్షి) :**
ఇటీవల జరిగిన కాంగ్రెస్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకుల అవినీతి బాగోతాలపై జరిగిన ప్రెస్మీట్ల సందర్భంగా, అంతటి అన్నయ్య గౌడ్ పై చేసిన ఆరోపణలు ఆధారాలతో నిరూపించడానికి మున్సిపల్ పరిధిలోని శాస్త్రి నగర్ అయ్యప్ప టెంపుల్ లో, ఈనెల 27న ఉదయం ఎనిమిది గంటలకు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులం సిద్ధంగా ఉన్నామని, తాము కూడా శాస్త్రి నగర్ అయ్యప్ప గుడి వద్దకు రావాలని, బి ఆర్ ఎస్ పార్టీ సోషల్ మీడియా మండల ఇన్చార్జి సీనియర్ బి ఆర్ ఎస్ పార్టీ నేత మహమ్మద్ రఫిక్ సవాల్ విసిరారు. అయ్యప్ప గుడిలో తడి బట్టలతో ప్రమాణం చేయడానికి, సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.



## రైతు సేవ కేంద్రంలో 50 శాతం రాయితీపై జీలుగ విత్తనాలు

### కరీంనగర్ జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి

**జమ్మికుంట, మే 25 (జనంసాక్షి):**
జమ్మికుంట మండలంలో జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, జమ్మికుంట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ పొనగంటి సంపత్,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్లూరి స్వప్న గారల ఆధ్వర్యంలో సోమవారం పచ్చి రొట్ట పంట లైనటువంటి జీలుగ విత్తనాలు 50% రాయితీపై రైతు సేవ కేంద్రం జమ్మికుంట నందు రైతులకి పంపిణీ చేయడం ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ జమ్మికుంట మండలంలోని తనుగుల పిఎసిఎస్, ధర్మారం పిఎసిఎస్, కోరపల్లి డిసిఎంఎస్, నాగంపేట డిసిఎంఎస్ లలో జీలుగా విత్తనాలు అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. ఈ జీలుగు విత్తనాలు రాయితీపై పొందాలనుకునే రైతులు తమ పట్టాదార్ పాస్ బుక్,ఆధార్ కార్డు,ఆధార్ లింక్ ఉన్నటువంటి మొబైల్ నెంబర్ తో తమకు సంబంధించిన వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించాలన్నారు. అలాగే 30 కె జి ల జీలుగ బస్తా పూర్తి ధర 4905/- రూపాయలు కాగా ప్రభుత్వం 50% రాయితీపై రైతులకు 2452/- రూపాయల కే అందించడం జరుగుతోందని,30 కిలోల బస్తా రెండున్నర ఎకరాలకు సరిపోతుందని ఆమె తెలిపారు.

**పచ్చి రొట్ట పంట వల్ల కలిగే లాభాలు:**

1.భూసారం పెంపు: జీలుగ పంట భూసారాన్ని పెంచుతుంది, నేలలో సేంద్రియ కర్బన పదార్థాన్ని, సూక్ష్మజీవులను వృద్ధి చేస్తుంది.

2. ఎరువుల ఖర్చు తగ్గింపు: జీలుగ గాలిలోని నత్రజనిని గ్రహించి భూమిలో స్థిరీకరిస్తుంది. దీని వల్ల యూరియా వాడకం 25–30% వరకు తగ్గుతుంది.

3.నీటి నిల్వ సామర్థ్యం పెంపు: నేల గుల్లబారి, నీటిని నిల్వ చేసుకునే శక్తి పెరుగుతుంది.

4.కలుపు నివారణ: జీలుగ వేగంగా పెరగడం వల్ల కలుపు మొక్కల పెరుగుదలను అడ్డుకుంటుంది.

5. చీడపీడల నివారణ: పంట మార్పిడి వల్ల చీడపీడల సమస్య తగ్గుతుంది.

6.జీలుగ పంటను 40 రోజులు పెంచి పూత రాకముందే భూమిలో కలియదున్నినట్లయితే 8 నుండి 12 టన్నుల జీవపదార్థం నేలలో కలుస్తుందని, ఇది నేలలో సమూల మార్పులకు కారణమై వానపాములకు, సూక్ష్మజీవులకు అనుకూల వాతావరణాన్ని సృష్టిస్తుందన్నారు.

రైతులు రసాయనిక ఎరువులపై ఆధారపడకుండా పచ్చిరొట్ట సాగు ద్వారా దీర్ఘకాలికంగా ప్రయోజనాలు పొందవచ్చునన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎమ్మెల్యే ఖాదర్ హుస్సేన్, మార్కెట్ సూపర్వైజర్ బాబా, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.



# రైతుల నియోజకవర్గం పెద్దపల్లి



- ప్రతినిత్యం రైతు సంక్షేమం కోసమే పాటుపడుతున్నాం
- ప్రతిపక్షాలన్నీ అభివృద్ధిని చూసి ఓర్వలేని మాటలు
- డబుల్ ఇంజన్ సర్కార్ రైతుల విషయములో విఫలం
- 20 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాము నిర్మాణానికి శంకుస్థాపన
- ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణరావు

**ఎలిగేడు,మే 25(జనంసాక్షి) :**
మండలం లోని,లాలపల్లి గ్రామంలో సోమవారం 20 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాము నిర్మాణం కోసం రూ. 14 కోట్ల 38 లక్షల నిధులతో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు తో కలిసి ప్రభుత్వ విప్ పెద్దపెల్లి ఎమ్మెల్యే రమణారావు భూమి పూజ శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణరావు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఎక్కడ కూడా గోదాముల నిర్మాణం చేపట్టలేదని మన ప్రాంతంలో వరి విపరీతంగా పండిందని, మొక్కజొన్నలు కూడా బాగా పంట వచ్చింది అన్నారు. వరి 50 నుంచి 60 బస్తాలు, మొక్కజొన్న 35 నుంచి 45 బస్తాల వరకు ఎకరాకు రైతులకు దిగుబడి వచ్చిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మార్క్ ఫెడ్ ద్వారా మక్కలు కొనుగోలు చేసి నిలువ చేసుకునేందుకు గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో సరియైన గోదాములు లేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ రాయల నాగేశ్వర రావు తోడ్పాటుతో 20 వేల మెట్రిక్ టన్నుల గోదామును నిర్మాణం చేసుకోబోతున్నామని అన్నారు. కో-ఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో నాబార్డు సహకారంతో ఇదే గ్రామంలో 14 వేల మెట్రిక్ టన్నుల గోదామును కూడా త్వరలో శంకుస్థాపన చేసుకుబోతున్నామని తెలిపారు. పెద్దపల్లి నియోజకవర్గంలో గత సంవత్సరం వేసంగి లో 1,92,000 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం రావడం జరిగిందన్నారు. ఈ వేసంగి సీజన్లో రెండు లక్షల పైనే మెట్రిక్ టన్నుల వరి ధాన్యం వస్తుందన్నారు. పెద్దపల్లి జిల్లాలో గత వేసంగిలో నాలుగు లక్షల తొమ్మిది వేల మెట్రిక్ టన్నుల వరి పండితే ఈ పెద్దపల్లి నియోజకవర్గం లోని రెండు సరాసరి లక్షల మెట్రిక్ టన్నుల వరి పండిందన్నారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నీరు నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలకు రావడం కారణంగా అధిక వరి మొక్కజొన్న పంటలు పండటం జరిగిందన్నారు.

ఉమ్మడి జిల్లాలో ఐదు లక్షల 40 వేల ఎకరాలకు ఎస్సారెస్పీ నీరు వస్తే అధికారుల లెక్కల ప్రకారం మన నియోజక వర్గానికి సుమారు లక్ష 30 వేల ఎకరాల వరకు నేరుగా ఎస్సారెస్పీ నీరు అందుతుందన్నారు. మానేరు, హుస్సేన్ మియా వాగు, చెరువులు, కుంటలు, బావులు ద్వారా మరో 50 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు.ఈ తెలంగాణ రాష్ట్రంలో ఎక్కువగా వరి పండేది పెద్దపల్లి నియోజకవర్గం అన్నారు. 2024 లో ఈ రాష్ట్రంలో 1000కోట్ల బోనస్ వస్తే పెద్దపల్లి నియోజగవర్గానికి 90 కోట్ల వరకు బోనస్ వచ్చిందని, ఈసారి కూడా సన్న వడ్లకు రాష్ట్రంలో 1740 కోట్ల బోనస్ వస్తే మన నియోజకవర్గం లోని రైతులకు 88 కోట్ల బోనస్ వచ్చిందన్నారు. ఇందుకు నిదర్శనం మన నియోజకవర్గంలోనే ఎక్కువగా వరి పండిస్తున్నారన్నారు. పంట మార్పిడి జరిగినప్పుడే వ్యవసాయం లాభసాటిగా ఉంటుందని ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఎమ్మెల్యేగా నేను వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు ఎప్పటికప్పుడు రైతులకు అవగాహన కల్పిస్తూనే ఉన్నామన్నారు. దీంతో ఈ నియోజకవర్గంలో పంట మార్పిడిలో భాగంగా 25 వేల ఎకరాల్లో మొక్కజొన్నలు వేయడం జరిగిందన్నారు. దీంతో లక్షల టన్నుల మక్కలు పండినాయన్నారు. గత ప్రభుత్వంలో మార్క్ఫెడ్ ద్వారా మక్కలు కొన్న దాఖలాలు లేనే లేవన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన తర్వాత క్వింటాలకు 2400 రూపాయల చొప్పున మక్కలు కొంటుంటే ప్రతిపక్ష నాయకులకు మింగుడు పడడం లేదన్నారు.

పంటలు అధిక దిగుబడి రావడంతో పాటు ఎండలు బాగా ఉండడంతో పాటు హమాలీల కొరత కారణంగా, అయినా హమాలీ లు రాత్రి 10 గంటల వరకు కష్టపడి పనిచేస్తు న్నారన్నారు. ఈ ప్రతిపక్ష పార్టీలు బిజెపి,బి ఆర్ ఎస్ రైతులను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారు న్నారు. రైతు గోస అంటున్న బిజెపి నాయకులు నరేంద్ర మోడీ వద్దకు పోయి గోసపడాలన్నారు. కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర పెంచినామని ప్రగల్బాలు పలుకుతున్నారే మక్కలు కొనరు, వరి ధాన్యం కూడా సరిగా తీసుకోరన్నారు. మహారాష్ట్ర , ఛత్తీస్గఢ్ రాష్ట్రాలలో డబుల్ ఇంజన్ సర్కారు ఉన్న అక్కడ పండించిన మొక్కజొన్న పంట అక్కడి రైతులు తెలంగాణకు తీసుకువచ్చి అమ్ముకుంటు న్నారన్నారు. దీన్ని బట్టి రైతులు ఎక్కడ గోసపడు తున్నారు తెలంగాణలో ఉన్న బిజెపి నాయకులు ఆలోచన చేయాలన్నారు. పేపర్ మీద మద్దతు ధర పెంచినమంటారే తప్ప ఒక్క రూపాయి కూడా ఇవ్వరు అన్నారు. బిజెపి సెంటిమెంటు రాజకీయాలు తప్ప రైతులకు, కూలీలకు, ఎలాంటి ఉపయోగపడర న్నారు. మన నియోజకవర్గంలో వేసంగి, వానకాలం రెండు లక్షల పైనే మెట్రిక్ టన్నుల పంట వస్తుందన్నారు. పంటలు నిలువ చేసుకునేందుకు గోదాములు ఉంటే రైతులకు ఎలాంటి ఇబ్బందులు రావని అన్నారు. ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ, గిడ్డంగుల చైర్మన్ రాయల నాగేశ్వర రావు తోడ్పాటుతో వచ్చే రెండున్నర సంవత్సరాలలో లక్ష మెట్రిక్ టన్నుల గోదాములలో నిర్మించుకోబోత ున్నామన్నారు. రైతులు ఒకే పంట వేయకుండా పంట మార్పిడి చెయ్యాలన్నారు. నేను మూడు ఎకరాలలో పామాయిల్ తోట త్వరలో పెట్టబోతున్నానన్నారు. మన నియోజకవర్గంలో 200 ఎకరాల్లోనే పామ్ ఆయిల్ తోటలు ఉన్నాయని సుమారు 2000 ఎకరాల వరకు పామాయిల్ తోటలు వేసుకోవాలని రైతులకు సూచించారు. పామాయిల్ తో పాటు, మార్కెట్లో డిమాండ్ ఉన్న పంటలు కూరగాయలు, పప్పు దినుసులు, తదితర పంటలు వేసుకోవాలన్నారు. యూరియా విషయంలో స్వయంగా బీజేపీ ఎంపీ రఘునందన్ రావు ఎరువులు, రసాయనిక ఎరువులు కేంద్రమే ఇస్తుందని చెప్పడం జరిగిందన్నారు.

నరేంద్ర మోడీ ఎరువులు, కాంప్లెక్స్ ఎరువులు ఇవ్వడం జరుగుతుందని స్వయంగా మీ బీజేపీ ఎంపీ చెప్పడం జరిగిందని రైతు గోస అంటూ అక్కడక్కడ ముసలి కన్నీరు కార్చే బదులు ఈ రాష్ట్రంలోకు కేంద్రం నుంచి వచ్చే ఎరువులు, రసాయనిక ఎరువులు అధికంగా తీసుకురావాలని విజయరమణ రావు బీజేపీ నాయకులకు సవాలు విసిరారు. చెరువులు కుంటల్లో నీరు తీయవద్దని రాబోయే వర్షాకాలంలో సరిగా వర్షాలు ఉండకుంటే రైతులకు ఇబ్బందులు ఉంటాయని ఆ గ్రామాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు చెరువుల కుంటల్లో నీరు తీయకుండా చూసుకోవాలని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణ రావు సూచించారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ప్రకాష్ రావు, కాంగ్రెస్ నేత దుగ్యాల సంతోష్ రావు,పలు గ్రామాల సర్పంచ్లు, మండల అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## 600 క్వింటాళ్ల పచ్చి రొట్ట విత్తనాలు

### - రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### - మండల వ్యవసాయ అధికారిని పైడితల్లి

**సుల్తానాబాద్,మే 25(జనంసాక్షి) :**
మండలంలోని ఐదు ప్రాథమిక సహకార సంఘాలకు గాను, 2026 వానాకాలాన్ని పురస్కరించుకొని, 50 శాతం సబ్సిడీపై పచ్చి రొట్ట విత్తనాలు అందుబాటులో ఉన్నాయని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారిని పైడితల్లి కోరారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారిని పైడితల్లి మాట్లాడుతూ సోమవారం ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు చేతుల మీదుగా సుల్తానాబాద్ ప్రాథమిక సహకార సంఘంలో పంపిణీ చేయడం జరిగిందని, 30 కేజీల బస్తా ధర 2452.50 రూపాయలని, ఒక ఎకరానికి 12 నుండి 15 కేజీల విత్తనాలు సరిపోతాయని తెలిపారు. రైతులు పచ్చి రొట్ట విత్తనాలు వేసి 45 రోజుల తర్వాత భూమిలో కలియ దున్నితే భూసారాన్ని పెంచడం తో పాటు, యూరియా వాడకం తగ్గించుకోవచ్చని, మూడు రోజులలో కట్టే జనుము విత్తనాలు కూడా అందుబాటులోకి వస్తాయని, రైతులు గమనించాలని మండల వ్యవసాయ అధికారిని పైడితల్లి సూచించారు.



### సుల్తానాబాద్ పట్టణాన్ని 19 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసిన

## ఘనత మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి దే

### బి.ఆర్.ఎస్ యూత్ నాయకులు

**సుల్తానాబాద్,మే 25(జనంసాక్షి) :**
పె ద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి సుల్తానాబాద్ పట్టణాన్ని 19 కోట్లతో అభివృద్ధి చేసి చూపించారని బి ఆర్ఎస్ యూత్ నాయకులు పేర్కొన్నారు. సోమవారం బి.ఆర్.ఎస్ పార్టీ యూత్ నాయకులు నిర్వహించిన ప్రెస్ మీట్ లో బి.ఆర్.ఎస్ యూత్ అధ్యక్షులు వాహీద్ మాట్లాడుతూ, గతంలో పెద్దపల్లి ఎమ్మెల్యేగా రెండు పర్యాయాలు పని చేసిన దాసరి మనోహర్ రెడ్డి సుల్తానాబాద్ పట్టణం లో 19 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశారు.. అందులో 3 కోట్ల సిడిపి నిధులతో సి.సి.రోడ్లు, 5 కోట్ల రూపాయలతో 35 పడకల ప్రభుత్వ ఆసుపత్రి , సుల్తానాబాద్ పట్టణం నుండి వివిధ గ్రామాలకు పలు బిటి రోడ్లు , పట్టణంలోని వివిధ కూడళ్లలో హై మాస్ లైట్లు, ఇందులో పలు అభివృద్ధి పనులు 11 కోట్ల టి.యు.ఎఫ్.ఐ.డి.సి నిధులతో నిర్వహించారని కేవలం సుల్తానాబాద్ పట్టణం అభివృద్ధి చెందింది బి.ఆర్.ఎస్ ప్రభుత్వం,దాసరి మనోహర్ రెడ్డి తో అన్నారు. అనంతరం యూత్ వైస్ ప్రెసిడెంట్ గాజుల అరుణ్ కుమార్ మాట్లాడుతూ, పెద్దపల్లి నియోజకవర్గం లో వడ్లు కొనుగోలు జరగక రైతులు ఇబ్బంది పడుతున్నారని వాటిని ప్రశ్నిస్తే ప్రజల దృష్టి మరల్చే విధంగా పెద్దపల్లి ప్రస్తుత ఎమ్మెల్యే విజయ రమణ రావు వారి అనుచరులతో ప్రెస్ మీట్లు పెట్టించి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పై వ్యక్తిగత దూషణలకు పాల్పడుతున్నారని , ప్రస్తుత ఎమ్మెల్యేకు చిత్తశుద్ధి ఉంటే ఐకేపీ సెంటర్లలోని ధాన్యం తరలింపుకు సరిపడ లారీలను సమకూర్చి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని , డిమాండ్ చేశారు. రైతులకు సకాలంలో వారి అకౌంట్లో డబ్బులు జమ చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ 6 వార్డు యూత్ ప్రెసిడెంట్ ఆరేపల్లి ప్రశాంత్,12 వార్డు ప్రెసిడెంట్ ఎం.డి సల్మాన్, యూత్ నాయకులు చిటికెల పరమేష్ , కందునూరి కిరణ్, మైనారిటీ యూత్ ప్రెసిడెంట్ ఎస్.కె షకీల్, నాయకులు పాల్గొన్నారు.



## మల్లమ్మ మృతికి కమీషనర్ అరుణశ్రీ బాధ్యత వహించాలి

### - ఏఐటీయూసీ నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎంఎ గౌస్ డిమాండ్..

**గోదావరిఖని, జనంసాక్షి:**
రామగుండం మున్సిపల్ కార్పొరేషన్లో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికురాలు మల్లమ్మ మృతి కి కమీషనర్ అరుణశ్రీ బాధ్యత వహించాలని,ప్రభుత్వం ఆమెపై చర్యలు తీసుకోవాలని, మల్లమ్మ కుటుంబానికి రూ.50 లక్షల నష్టపరిహారం చెల్లించాలని,ఆమె కుటుంబంలో ఒకరికి ఉపాధి కల్పించి ఆర్థిక భరోసా ఇవ్వాలని ఏఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎంఎ గౌస్ డిమాండ్ చేశారు. సోమవారం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ముందు కార్మికులు చేపట్టిన మెరుపు సమ్మె నుద్దేశించి ఆయన మాట్లాడుతూ వేసవిలో రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలు 50 డిగ్రీలకు చేరుకున్నా కార్మికుల పని వేళలను మార్చడంలో నగర పాలక సంస్థ కమిషనర్ విఫలమయ్యారని ఆయన ఆరోపించారు.కార్మికులకు వేసవి కాలంలో కనీసం ఓఆర్ఎస్ పాకెట్ లు, మజ్జిగ ప్యాకెట్లు, తలపాగాలు కూడా సరఫరా చేయడం లేదని ఆయన ఆరోపించారు. కార్మికురాలు మల్లమ్మ ఇన్ మస్టర్ పడి విధులకు హాజరు కాగా,సాయంత్రం వరకు కూడా ఇంటికి చేరకపోవడం తో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యి మున్సిపల్ ఆఫీస్లో సమాచారం ఇచ్చినా సంబంధిత కార్మికురాలి ఆచూకీ కనుగొనడంలో సిబ్బంది నిర్లక్ష్యం చేయడం మూలాన, రెండు రోజుల అనంతరం మల్లమ్మ శవమై కనిపించిందని,ఎండ తీవ్రత అధికంగా ఉన్న సమయంలో పని చేస్తూ వడదెబ్బ వల్ల మరణించిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.సదరు కార్మికులపై అజమాయిషీ చేసే సానిటరీ ఇన్స్పెక్టర్, సూపర్వైజర్ల నిర్లక్ష్యం వల్లే మల్లమ్మ ప్రాణాలు కోల్పోయిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.దీని కంతటికీ కారణమైన కమీషనర్పై ప్రభుత్వం విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.అదేవిధంగా కార్మికుల పని వేళలను మార్చి వారికి కొంత ఉపశమనం కలిగించాలని ఆయన కోరారు.



# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి: స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ

❍ ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించిన అదనపు కలెక్టర్



**పెద్దపల్లి,మే 25(జనంసాక్షి) :**
అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని లిస్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా లిస్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీలి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.సుల్తానాబాద్ మండలం మియాపూర్ గ్రామానికి చెందిన గండి సుగుణ తనకు అంత్యోదయ కార్డు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పౌరసరఫరాల శాఖ అధికారిక రాస్తూ నిబంధనలు ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని ఒక కలెక్టర్ సూచించారు.గోదావరిఖని చెందిన సువర్ణ గోదావరిఖని ఆసుపత్రిలో ఔట్సోర్సింగ్ ద్వారా పేషంట్ కేర్ విభాగం క్రింద తనకు పని చూపించినప్పటికీ 15 రోజులలో తొలగించారని తనకు పని తిరిగించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా గోదావరిఖని ఆసుపత్రి సూపరింటెండెంట్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.పెద్దపల్లి పట్టణానికి చెందిన మాచర్ల సుగుణ తన భర్త మరణించారని తనకు వితంతు పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా సంబంధిత అధికారులకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# స్వేరోస్ విక్టరీ డే సంబరాలు



**శంకరపట్నంమే 25 (జనంసాక్షి):**
శంకరపట్నం మండల పరిధిలోని మొలంగూర్ గ్రామంలో సోమవారం స్వేరోస్ విక్టరీ డే సంబరాలు ఘనంగా నిర్వహించారు. కాకతీయుల కాలం నాటి చారిత్రక మొలంగూర్ ఖిలా గుట్ట వద్ద ఉన్న దూద్ బావి ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమానికి కరీంనగర్ స్వేరోస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాతంగి శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. కార్యక్రమం ప్రారంభంలో గ్రామంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం స్వేరోస్ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా స్వేరోస్ నాయకులు మాట్లాడుతూ, 2013 మే 25న మలావత్ పూర్ణ ఆనంద్ ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించి దేశానికి గర్వకారణంగా నిలిచిందన్నారు. ఎవరెస్ట్ శిఖరంపై భారత జాతీయ జెండాతో పాటు డాక్టర్ బీఆర్ అంబేద్కర్, ఎస్ ఆర్ శంకరన్ చిత్రపటాలను ప్రదర్శించడం ద్వారా సామాజిక స్ఫూర్తిని ప్రపంచానికి చాటిందని పేర్కొన్నారు. అంత చిన్న వయస్సులోనే మలావత్ పూర్ణ ఎవరెస్ట్ అధిరోహించేందుకు ప్రోత్సహించిన సుప్రీం స్వేరో డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సేవలను కొనియాడారు. ఆయన గురుకుల కార్యదర్శిగా ఉన్న సమయంలో విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, సాహసోపేత ఆలోచనలను పెంపొందించేలా చేసిన అభివృద్ధి ప్రస్తుతం కనిపించడం లేదని విమర్శించారు.అనంతరం మొలంగూర్ జిల్లా పరిషత్ హైస్కూల్లో చదివి "క్లిక్‌బుక్ డాట్ కామ్" వెబ్‌సైట్‌ను రూపొందించిన మోరే మనోహర్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన యువకుడు సాంకేతిక రంగంలో ప్రతిభ కనబరిచి ముందుకు రావడం అభినందనీయమని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్వేరోస్ జిల్లా అధ్యక్షులు జట్టిపల్లి అనిల్, స్వేరోస్ నెట్‌వర్క్ రాష్ట్ర కో-కన్వీనర్ గడప రాజు, మాజీ సీనియర్ టిటిసి అధ్యక్షులు గొర్రె చిరంజీవి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మాతంగి మారుతి, మాతంగి రోహిత్, నాయకులు మహిపాల్, మోరే శ్రీను, మాతంగి చరణ్ తేజ్, తరుణ్, యశ్వంత్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పచ్చిరొట్ట సాగుతో భూసారం పెంపు

❍ రైతులకు జీలుగ విత్తనాలు పంపిణి
❍ నా ప్రాణం ఉన్నంతవరకు రైతులకు నష్టం జరగదు
❍ రైతులు సంయమనం పాటించండి. బిజెపి, బి ఆర్ ఎస్ రెండు రైతు వ్యతిరేక పార్టీలు
❍ రైతులు వరి కొయ్యలను కాల్చకండి. భూసారం తగ్గిపోతుంది
❍ ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు



**సుల్తానాబాద్,మే 25(జనం సాక్షి):**
నా ప్రాణం ఉన్నంతవరకు రైతులకు నష్టం జరగదని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయ రమణారావు స్పష్టం చేశారు.సోమవారం సుల్తానాబాద్ ప్రాథమిక పరపతి సహకార సంఘం ఆధ్వర్యంలో రైతులకు జీలుగు విత్తనాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకాగా, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, సంఘం సీఈవో బూర్గు సంతోష్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ, ప్రభుత్వం రైతులకు 50 శాతం రాయితీపై అందజేస్తున్న, జానుము, జీలుగ విత్తనాలను స్థానిక నాయకులతో కలిసి పంపిణీ చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో విజయ రమణారావు మాట్లాడుతూ, సీఎం రేవంత్ రెడ్డి తాను ఇద్దరం రైతు పక్షపాతుల మేనని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆదుకుంటున్నామన్నారు.రెండు రోజులలో కొనుగోలు కేంద్రాలలో దాన్యం విక్రయాలు పూర్తవుతాయని తెలిపారు. రైతుల వరి ధాన్యం విక్రయించిన రెండు రోజులకే రైతు ఖాతాల్లో డబ్బులు జమ అవుతున్నాయని, అది కాంగ్రెస్ పార్టీ ఘనత అని తెలిపారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఇప్పటివరకు మక్కలు, శనిగలు, కందులు, పెసర్లు,వివిధ రకాల ధాన్యం ఎంత కొనుగోలు చేశారో శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బి ఆర్ ఎస్ మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి రైతుల గురించి ఏనాడు ఆలోచించలేదని, అలాంటి వ్యక్తి ఈరోజు రైతుల కోసం మాట్లాడడం సిగ్గుచేటన్నారు.బిజెపి, బిఆర్ఎస్ పార్టీ నాయకులకు ఏమి మాట్లాడాలో అర్థం కావడంలేదని, కొనుగోలు కేంద్రాలలో కటింగ్ లేకపోవడంతో ప్రతిపాక్షాలకు మాట్లాడే పరిస్థితి లేదని, రైతులను రెచ్చ కొట్టుతున్నారని, రైతులకు అన్ని తెలుసునని ధ్వజమెత్తారు. బిజెపి, బి ఆర్ ఎస్ నాయకులు తల, ఓ చేతులు కిందికి పెట్టి నడిచిన, వారిని నమ్మే పరిస్థితి లేదన్నారు. సుల్తానాబాద్ సహకార సంఘం అన్ని రంగాల్లో ముందున్నదని, చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ తో పాటు సిబ్బంది రైతు సంక్షేమం కోసం పాటుపడుతుంటే ఓర్వలేని, ప్రతిపక్షాలు గగ్గోలు పెడుతున్నాయని విమర్శించారు. రైతుల కోసం అనునిత్యం కొనుగోలు సెంటర్లను సందర్శించి, రైతు నష్టపోకుండా చర్యలు చేపట్టుతున్నామని, ఏవైనా చిన్న పొరపాట్లు జరిగిన వెంటనే సవరించి,సమస్యను పరిష్కారం చేస్తున్నామని తెలిపారు. బిజెపి, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు రాక్షస ఆనందం పొందుతున్నారని ధ్వజమెత్తారు. ఇప్పటివరకు సుల్తానాబాద్ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలలో ఒక లక్ష 77 వేల క్వింటాల్ కొనుగోలు చేశామన్నారు. మూడు లక్షల మెట్రిక్ టన్నుల లక్ష్యం పూర్తి కాగా, మరో లక్ష కొనుగోలు చేయాల్సి ఉందన్నారు. కొనుగోలు కేంద్రాలలో వేగం పెంచి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టుతున్నామని స్పష్టం చేశారు. పంటభూముల సారాన్ని పెంచేందుకు సేంద్రియ ఎరువుల వినియోగమే మేలు అని, ఇందుకోసమే తమ ప్రభుత్వం రైతులకు జీలుగ విత్తనాలను 50శాతం రాయితీపై అందిస్తోందని స్పష్టం చేశారు. విత్తనాలు నాటి ఏపుగా పెరిగిన పైరును భూమిలో కలియదు దున్నితే భూసారం పెరుగుతుందన్నారు.రైతులు సేంద్రియ ఎరువుల వినియోగంపై దృష్టి సారించాలని సూచించారు. రసాయనిక ఎరువుల వినియోగాన్ని తగ్గించాలని కోరారు. సేంద్రియ ఎరువుల వాడకంతో పెట్టుబడి తగ్గి దిగుబడి ఎక్కువగా రావడం వల్ల రైతులు ఎక్కువ లాభాలు పొంద వచ్చని పేర్కొన్నారు. వ్యవసాయ అధికారుల సూచనలు సలహాలు పాటించి సాగులో యాజమాన్య పద్ధతులను పాటించాలన్నారు. రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పెద్దపల్లి రైతుల ధాన్యంలో కోతలు పెట్టి నట్టేటముంచిన వారే ఈరోజు నీతులు పలుకుతున్నారని విమర్శించారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యం కొనుగోలు క్వింటలకు 10 నుండి 15 కిలోల వరకు కోతలు విధించి వారి నడ్డి విరిచిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వనీదేనని అన్నారు.ప్రజాప్రభుత్వంలో రైతులు పండించిన ధాన్యం కొనుగోలు విషయంలో కటింగ్ లేకుండా అన్నదాతలకు అండగా ఉంటున్నామ న్నారు. తడిసిన రంగు మారిన చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని అన్నారు. రైతులు ఎవ్వరూ వరి కొయ్యలను కాల్చకూడదని కోరారు. వరి కొయ్యలను కాల్చడం ద్వారా భూసారం తగ్గిపోతుందని అగ్ని ప్రమాదాలకు గురవ్వడం జరుగుతుందని దానిని మానుకోవాలని రైతులను కోరారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్,మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సీనియర్ కాంగ్రెస్ నేత ధన్నాయక్ దామోదర్ రావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలుక సతీష్,మండల వ్యవసాయ అధికారిని పైడితల్లి, సంఘం సీఈవో బూర్గు సంతోష్, తోపాటు డైరెక్టర్లు కూ కట్ల ఓదెలు, పోతర్ల కమలమ్మ, గెల్లు పద్మ, సురేష్ రెడ్డి, దాసరి విజయ్,కౌన్సిలర్లు వ్యవసాయ శాఖ అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొనగా,ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ ,సంఘం సీఈవో బూర్గుసంతోష్, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణారావును, ప్రజా ప్రతినిధులను శాలువాతో ఘనంగా సత్కరించారు.



# న్యాయవాదుల విధుల బహిష్కరణ

**సుల్తానాబాద్,మే 25(జనంసాక్షి) :**
హైదరాబాద్ హైకోర్టు న్యాయవాది ఖాజా మొయినుద్దీన్ పై జరిగిన దారుణ హత్యను తీవ్రంగా ఖండిస్తూ సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వొడ్నాల రవీందర్ మాట్లాడుతూ మొహినిద్దీన్ ను హత్య చేసిన నిందితులపై ప్రభుత్వం వెంటనే కఠిన చర్యలు తీసుకొని, బాధ్యులను చట్టం ముందు నిలబెట్టాలని డిమాండ్ చేశారు.అలాగే న్యాయవాదుల భద్రత కోసం ప్రభుత్వం ప్రత్యేక రక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. మృతుని కుటుంబ సభ్యులకు బార్ అసోసియేషన్ తరపున ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ఆవునూరి సత్యనారాయణ,న్యాయవాదులు భూసారపు బాలకిషన్ ప్రసాద్,జోగుల రమేష్,బోయిని భూమయ్య,గుడ్ల వెంకటేష్,మల్యాల కరుణాకర్,అంబాల రాజు,అశోక్,సందీప్ పాల్గొన్నారు.

## పలు మృతుల కుటుంబాలను పరామర్శించిన, మాజీ, శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి

**సుల్తానాబాద్,మే 25(జనంసాక్షి) :**
పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి సోమవారం, సుల్తానాబాద్ పట్టణంతో పాటు కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని వెన్నంపల్లి గ్రామానికి చెందిన మృతుల కుటుంబాలను వారి నివాసాలకు వెళ్లి పరామర్శించారు. కుటుంబ సభ్యులకు



ప్రగాఢ సానుభూతి తెలియజేసి, మృతుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు.వారి వెంట సుల్తానాబాద్ పట్టణ అధ్యక్షుడు పారుపల్లి గుణపతి, మాజీ ఎంపీపీ నూనెటి సంపత్ యాదవ్, మాజీ జడ్పీటీసీ వంగల తిరుపతిరెడ్డి, ఓదెలు,తిప్పారపుదయాకర్, అనుమాల బాబురావు,కూకట్ల గోపి,మహమ్మద్ రఫీక్, సురేష్,శ్రీనివాస్, దేవయ్య, తిరుపతి,శ్రీనివాస్,కార్యకర్తలు ఉన్నారు.

## ఎల్లయ్య చెరువు మట్టి వ్యవహారంపై
# అఖిలపక్ష ఆగ్రహం
### రైతులకు కాకుండా వెంచర్లకు మట్టి అమ్మకాలపై విమర్శలు



**బాన్సువాడ మే 23 (జనంసాక్షి)**
బాన్సువాడ: పట్టణంలోని ఆర్ఎంబీ గెస్ట్ హౌస్‌లో ఆదివారం ఎల్లయ్య చెరువు మట్టి తవ్వకాల వ్యవహారంపై అఖిలపక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ప్రతిపక్ష కౌన్సిలర్లు అధ్యక్షత వహించారు. బీఆర్ఎస్, బీజేపీ, టీఆర్ఎస్, టీడీపీ నాయకులు పాల్గొని ప్రభుత్వ పార్టీ నాయకులపై తీవ్ర విమర్శలు గుప్పించారు.నాయకులు మాట్లాడుతూ?అభివృద్ధి పేరుతో చెరువులో తవ్విన మట్టిని నిజమైన రైతులకు అందించాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ, అది ఇటుక బట్టీలు, వెంచర్ నిర్వాహకులు, చెరువు పక్కన ఉన్న ప్లాట్ యజమానులకు భారీ స్థాయిలో టిప్పర్ల ద్వారా అమ్ముతున్నారని ఆరోపించారు. "ఇదేనా అభివృద్ధి?" అని ప్రశ్నించారు.బాన్సువాడ మున్సిపల్‌లో ఉన్న ఏడుగురు ప్రతిపక్ష కౌన్సిలర్లు ఇప్పటికే ఆర్డీవోకు, ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి స్పందన రాలేదని తెలిపారు. తాజాగా జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చినా పరిస్థితిలో మార్పు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికార పార్టీ నాయకులే మట్టిని అక్రమంగా విక్రయిస్తున్నారని ఆరోపించారు. "కౌన్సిలర్ల మాటకు విలువ లేదా? అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు?" అని ప్రశ్నించిన వారు, వెంటనే అక్రమ రవాణాను నిలిపివేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. నిజమైన అభివృద్ధి అంటే రైతులకు ఉపయోగపడే విధంగా మట్టిని వారి పొలాలకు తరలించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో టీఆర్ఎస్ నాయకులు అంజిరెడ్డి, నార్ల రత్నకుమార్, మామిళ్ల రాజు, బీజేపీ నాయకులు శంకర్ గౌడ్, తృప్తి ప్రసాద్, టీడీపీ నాయకుడు శంషుద్దీన్‌తో పాటు ప్రతిపక్ష కౌన్సిలర్లు పాల్గొన్నారు.



## సమ్మె చేస్తున్న ఐకెపి వివోఏ లు

**నందిపేట్ మే 25 జనంసాక్షి:**
తెలంగాణ రాష్ట్ర వి.ఓఏ స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జేఏసీ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఐకెపి ఆధ్వర్యంలో పనిచేసే వివోఎ లు తమ సమస్యలను పరిష్కరించాలంటూ, పనికి తగ్గ వేతనాన్ని ఇచ్చి ఆదుకోవాలంటూ ప్రభుత్వానికి డిమాండ్ చేస్తూ సమ్మెలోకి వెళ్లారు. అందులో భాగంగానే సోమవారం నందిపేట మండల కేంద్ర మండల పరిషత్ ఆవరణలో నందిపేట్, డొంకేశ్వర్ మండలాల ఐకెపి వివో ఎ జేఏసీ ఆధ్వర్యంలో నిరవధిక సమ్మెను ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల వివో ఏ అసోసియేషన్ అధ్యక్షులు తలమట్ల లత ఉపాధ్యక్షులు వనజ మాట్లాడుతూ.... ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలను క్షేత్రస్థాయిలో లబ్ధిదారులకు అందజేసేందుకు మా వీవోఎ లు ఎంతగానో కృషి చేస్తున్నామని, ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉద్యోగ బాధ్యతలు చేపడుతున్నామని, ప్రభుత్వం ప్రతి కుటుంబ తలసరి ఆదాయం పెరిగేల ఐకెపి ద్వారా రుణాలు మంజూరు చేస్తుందని ఆ రుణాల మంజూరును రికవరీలను చేసేది మేమేనని, నిరుపేద కుటుంబాల తలసరి ఆదాయం పెంచేలా మంచి ఆలోచన చేసే ప్రభుత్వాం మ వివోఎ లాను కూడా ఆదుకోవాలని కోరారు. మాకు ఇచ్చే వేతనాలు అవమానించే విధంగా ఉన్నాయని గౌరవ వేతనం అంటే కనీసం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు., అలాగే సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించి హెచ్ఆర్ పాలసీ వర్తింపజేయాలని, సాధారణ ఆరోగ్య భీమా సౌకర్యం 20 లక్షల వరకు కల్పించాలని, ప్రభుత్వం ఇచ్చే జీతంతో సెల్‌ఫోన్ కూడా రాదని కనీసం ట్యాబ్ ఇంటర్నెట్ సౌకర్యం కల్పించి పని చేయించుకోవాలని ఎద్దేవ చేశారు. అర్హులైన వివో ఏ లను గుర్తించి సీసీలుగా పదోన్నతి కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డొంకేశ్వర్ నందిపేట మండల వివో ఎ లు పాల్గొన్నారు.

## విజయవంతంగా ముగిసిన విద్యార్థుల వేసవి శిక్షణ కార్యక్రమం

**సిరికొండ మే 25(జనంసాక్షి ):**
సిరికొండ మండల కేంద్రంలోని పీఎం శ్రీ తెలంగాణ ఆదర్శ పాఠశాల మరియు కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన వేసవి శిక్షణ శిబిరం విజయవంతంగా ముగిసింది. విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీసేందుకు, వారిలో దాగి ఉన్న ప్రతిభను ప్రోత్సహించేందుకు ఈ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా నిర్వహించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ రాజేష్ రెడ్డి తెలిపారు.శిబిరంలో భాగంగా విద్యార్థులకు సబ్జెక్ట్ పరిజ్ఞానం, వ్యక్తిత్వ వికాసం, నైపుణ్యాభివృద్ధి, సైన్స్ మరియు సాంస్కృతిక కార్యక్రమాలపై ప్రత్యేక శిక్షణ అందించారు. వేసవి సెలవులను సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొనడం అభినందనీయమని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాశాఖాధికారి రాములు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు సృజనాత్మక



కార్యక్రమాల్లో కూడా ముందుండాలని సూచించారు. ఈ తరహా శిక్షణ శిబిరాలు విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తాయని అన్నారు.ఈ సందర్భంగా శిబిరంలో పాల్గొన్న విద్యార్థులకు ధ్రువీకరణ పత్రాలు మరియు బహుమతులను అందజేశారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన జిల్లా విద్యాశాఖాధికారి , అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్, జిల్లా సైన్స్ ఆఫీసర్‌లకు పాఠశాల ప్రిన్సిపాల్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## మిషన్ భగీరథ పైప్ లైన్ కు మరమ్మత్తులు

**పిట్లం మే 25(జనం సాక్షి)**
పిట్లం మండల పరిధిలోని కంబాపూర్ గ్రామానికి వెళ్ళవలసిన మిషన్ భగీరథ నీళ్ల వైఫ్ లైను ఖంబాపూర్ కాకి వాగు వద్ద పగిలిపోయింది. విషయం తెలుసుకున్న సర్పంచ్ సుజాత శ్రావణ్ దేశాయ్ వేసవికాలం ఉన్నందువలన పైప్ లైన్ పగిలిపోయిన వెంటనే గ్రామంలో నీటి ఎద్దడి ఏర్పడడంతో తక్షణమే పంచాయతీ సిబ్బందితో పైప్ లైన్ మరమ్మత్తులు చేసి నీటిని యధావిధిగా గ్రామానికి చేరవేశారు. వెంటనే స్పందించిన సర్పంచ్ కి గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు. యువకులు, గ్రామస్తులు గ్రామ అభివృద్ధికి సహకరించాలని తెలిపారు. గ్రామంలో ఏదైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ అంబయ్య, నాగరాజ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీలకు కేంద్రం నిధులు విడుదల

**ముస్తాబాద్ మే 25 (జనంసాక్షి)**
గ్రామపంచాయతీలు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టలాడుతున్న తరుణంలో గ్రామీణ స్థానిక సంస్థల బలోపేతానికి కేంద్ర 16వ ఆర్థిక సంఘం భారీగా నిధులను కేటాయించింది. ముఖ్యంగా గ్రామాల్లో వీధి దీపాల, నిర్వహ ణ తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, వంటి ప్రాథమిక సేవలను కొనసాగించడంలో పంచాయతీలు అనేక ఇబ్బందులను
ఎదుర్కొంటున్నాయి, కొంతకాలంగా పాలక వర్గాలేని కారణంగా గ్రామ పంచాయతీలకు భారీగా నిధులు నిలిచిపోయాయి, దీంతో కేంద్ర ప్రభుత్వం 2026-27 ఆర్థిక సంవత్సరం నుంచి 2030-31 వరకు ఐదేళ్ల కాలానికి గాను తెలంగాణ రాష్ట్రానికి రూ.9,968 కోట్ల నిధులను మంజూరు చేసింది, దీనితోపాటు ఈ నిధుల వినియో గం, పర్యవేక్షణ, పార దర్శకతపై కేంద్ర ప్రభు త్వం స్పష్టమైన మార్గ దర్శకాలను జారీ చేసింది. ఈ నిధులను కేవలం గ్రామ పంచా యతీల,మౌలిక సదు పాయాల అభివృద్ధి, తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, వ్యర్థాల నిర్వహణ, గ్రామీణ రహదారులు, స్ట్రీట్ లైట్‌ల ఏర్పాటు వంటి ప్రజా సేవల కోసమే వినియోగించాలని కేంద్రం స్పష్టం చేసింది. అయితే ఈ గ్రాంట్లను ఎలాంటి పరిస్థితుల్లో నూ ప్రభుత్వ ఉద్యోగు ల వేతనాలు, పెన్షన్ల చెల్లింపుల కోసం ఉపయోగించరాదని ఖచ్చితమైన నిబంధన విధించింది.ఆడిట్‌లో ఏవైనా లోపాలు గుర్తిస్తే తక్షణమే సరిదిద్దాలని, అవకతవకలు, నిధుల దుర్వినియోగం జరిగి నట్లు తేలితే చట్టపర మైన కఠిన చర్యలు తీసుకోవాలని దీనిపై తగిన పరిపాలన ఉత్తర్వులు జారీ చేయాలని రాష్ట్ర ప్రభు త్వాన్ని ఆదేశించింది.ఐదేళ్ల కాలానికి ఆర్థిక సంఘం దేశం మొత్తా నికి రూ.4,35,236 కోట్లను గ్రాంట్లుగా ప్రక టించింది. ఇందులో 80 శాతం నిధులు నేరుగా పంచాయతీ లకు, 10 శాతం మండ ల పరిషత్‌లకు, మరో 10 శాతం జిల్లా పరిష త్‌లకు దక్కుతాయి. ఈ నిధులను ఏటా జూన్, అక్టోబర్ నెలల్లో రెండు విడతల్లో విడుదల చేస్తారు. 2026 నాటి అంచనా ల ప్రకారం గ్రామీణ జనాభాకు 90 శాతం, రాష్ట్ర వైశాల్యానికి 10 శాతం వెయిటేజీ ఇచ్చారు. ఈ లెక్కన తెలంగాణ గ్రామీణ జనాభాకు 1.92 శాతం, వైశాల్యానికి 0.37 శాతం చొప్పున మొత్తం రూ.9,968 కోట్ల నిధులు దక్కాయి.



## జిల్లా విద్యాధికారి కేజీబీవీ రుద్రంగి పాఠశాల సమ్మర్ క్యాంపు సందర్శన

**రుద్రంగి మే 25 (జనం సాక్షి)**
మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాల యందు సమ్మర్ క్యాంప్ ముగింపు సందర్భంగా జిల్లా విద్యాధికారి జగన్మోహన్ రెడ్డి పాల్గొని పిల్లలకు నిజజీవితంలో ఆత్మవిశ్వాసం, అదనపు విద్య నైపుణ్యాలు, ఆలోచన సామర్థ్యం పెంచడానికి యోగతో శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతతను కలుగుతాయని, పెయింటింగ్స్ ద్వారా సృజనాత్మకత పెంపందుతాయని సమ్మర్ క్యాంప్ ద్వారా కలుగుతాయని ఉద్ఘాటించారు. జిల్లా స్థాయిలో సమ్మర్ క్యాంప్ నిర్వహించడానికి కేజీబీవీ రుద్రంగి ని ఎన్నుకున్నందుకు జిల్లా విద్యాధికారికి కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ మంకు వనిత కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫైనాన్స్ సెక్షన్ ఆఫీసర్ పద్మ, జిల్లా కోఆర్డినేటర్ పద్మజ,మండల విద్యాధికారి రామకృష్ణ, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సమ్మె రెడ్డి , వివిధ పాఠశాల కేజీబీవీ ఎస్ ఓ లు పద్మ ,శిరీష, స్వప్న ,శ్రీలత, కేజీబీవీ రుద్రంగి ఉపాధ్యాయినీలు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.




### నవనాథపురం ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యవర్గానికి ఈఆర్ ఫౌండేషన్ సన్మానం

**ఆర్మూర్,మే 25 (జనంసాక్షి):**



ఇటీవల నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన నవనాథపురం ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యవర్గాన్ని ఈఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఈరవత్రి రాజశేఖర్ వారి కార్యాలయంలో ఘనంగా సన్మానించారు.నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి ఫౌండేషన్ తరపున గౌరవ అధ్యక్షుడు సత్ పూతే శ్రీనివాస్, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సుంకరి గంగమోహన్, కార్యదర్శి దినేష్, ఉపాధ్యక్షుడు షికారి శ్రీనివాస్,కోశాధికారి రాజేందర్, కార్యవర్గం,తమ్మే వినోద్,బారాడు గణేష్ లకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ ఈరావత్రి రాజశేఖర్ మాట్లాడుతూ జర్నలిజం వృత్తి విలువలతో కూడుకుంద న్నారు. ప్రజల పక్షాన నిలబడి వాస్తవాలను జనాలకు చూపిస్తున్న జర్నలిస్టులను సన్మానించడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. వాస్తవ కథనాలతో, విలువలతో కూడిన జర్నలిజంతో ఆర్మూర్ ప్రజలను మరింత చైతన్య పరచాలని కోరారు.భవిష్యత్తులో మరిన్ని విజయాలు చేరుకోవాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు రాంప్రసాద్, అర్గుల్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ హాస్టళ్ల నాన్ టీచింగ్ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి

## ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు సీఐటీయూ వినతి



**కరీంనగర్ టౌన్, మే 25, ( జనంసాక్షి)**
తెలంగాణ రాష్ట్రంలోని మోడల్ స్కూల్ హాస్టళ్లలో పనిచేస్తున్న నాన్ టీచింగ్ మహిళా సిబ్బంది సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ నాయకులు ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎడ్ల రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం మోడల్ స్కూళ్ల ద్వారా వెనుకబడిన తరగతుల బాలికలకు నాణ్యమైన విద్యను అందిస్తోందని, లక్షలాది మంది విద్యార్థినులు లబ్ధి పొందుతున్నారని తెలిపారు. అయితే హాస్టళ్లలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులు గత 13 సంవత్సరాలుగా అతి తక్కువ వేతనాలతో విధులు నిర్వర్తిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి హాస్టల్‌లో కేర్ టేకర్ కమ్ వార్డెన్, ఏఎన్ఎం, హెడ్ కుక్, అసిస్టెంట్ కుక్స్, వాచ్ ఉమెన్, స్వీపర్ తదితర పోస్టుల్లో పనిచేస్తున్న మహిళలకు వారాంతపు సెలవులు, పండుగ సెలవులు లేకుండా 24 గంటల విధులు నిర్వహింపజేస్తున్నారని పేర్కొన్నారు. దీంతో అనారోగ్య సమస్యలు, కుటుంబ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.
యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం. సునీత మాట్లాడుతూ 24 గంటల విధానాన్ని రద్దు చేసి 8 గంటల పని విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఖాళీ పోస్టులను భర్తీ చేయడం, సిబ్బందిని పెంచడం, పనిభారం తగ్గించడం, కనీస వేతనాన్ని రూ.26 వేలుగా నిర్ణయించడం, పేరోల్ విధానం అమలు చేయాలని కోరారు. అదనంగా ప్రతి హాస్టల్‌కు ఇద్దరు స్వీపర్లు, ఒక కంప్యూటర్ ఆపరేటర్‌ను నియమించాలని డిమాండ్ చేశారు. అలాగే వారాంతపు సెలవులు, పండుగ సెలవులు, ప్రసూతి సెలవులు కల్పించడంతో పాటు అర్హతలకు అనుగుణంగా పదోన్నతులు ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్ఐ, రిటైర్మెంట్ బెనిఫిట్లు అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు కృష్ణవేణి, స్వరూప, గిరిజ, ఎల్లవ్వ, లక్ష్మి, స్వరూప్ తదితరులు పాల్గొన్నారు.

# నగరం నుండి డంప్ యార్డ్ తొలగించాలి

## రాజకీయ పక్షాల జేఏసీ డిమాండ్




**కరీంనగర్ టౌన్, మే 25,(జనంసాక్షి)**
కరీంనగర్ నగరంలో సంవత్సరాలుగా కొనసాగుతున్న డంప్ యార్డ్ సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే డంప్ యార్డ్‌ను నగరం నుండి తొలగించాలని రాజకీయ పక్షాల జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సిపిఐ, సిపిఎం, బీఆర్ఎస్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్, జనసేన పార్టీల నాయకులు ప్రజావాణిలో ఎస్ఈ రాజ్‌కుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం నగర కార్యదర్శి గుడికందుల సత్యం, సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు జంగిలి ఐలందర్ యాదవ్, జిందం ప్రసాద్, కొక్కిరాల సత్యరావు మాట్లాడుతూ డంప్ యార్డ్ నుంచి వెలువడుతున్న పొగతో ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సమస్య పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు. ఎన్నికల సమయంలో డంప్ యార్డ్ సమస్యను పరిష్కరిస్తామని హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత మాట మార్చడం ప్రజలను మోసం చేయడమే నన్నారు. ప్రభుత్వాలు మారుతున్నా డంపింగ్ యార్డ్ సమస్య మాత్రం అలాగే కొనసాగుతోందని, వెంటనే పరిష్కారం చూపకపోతే రాజకీయ పక్షాల ఆధ్వర్యంలో భారీ ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. వినతిపత్రానికి స్పందించిన అధికారులు ఆరు నెలల్లో కరీంనగర్ నగరంలో డంప్ యార్డ్ లేకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే విలీన గ్రామాల నుంచి ట్రాక్టర్ల ద్వారా వచ్చే చెత్తను ఆయా గ్రామాల పరిధిలోనే డంప్ చేసే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, సిపిఎం నాయకులు పైడిపల్లి రాజు, పున్నం రవి, ఆసంపల్లి వినయ్, న్యాలపట్ల రాజు, రోహిత్, బీర్ల పద్మ, కొట్టే అంజలి, మామిడిపల్లి హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ



**ముస్తాబాద్ మే 25 (జనంసాక్షి)**
ముస్తాబాద్ మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పోతుగల్ ను రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ సంపత్ ఆకస్మిక తనిఖీ చేశారు మాట్లాడుతూ పోలియో రహిత భారత దేశం ఇప్పుడు టీకాల వల్ల సాధ్యమైంది అని క్రమం తప్పకుండా నిర్దేశించిన సమయంలో నిర్దేశించిన మోతాదులో భారత దేశం అందించబడుతున్నా వ్యాక్సిన్ ను చిన్నపిల్లలు మరియు గర్భవతులు ఎట్టి పరిస్థితులలో నైనా టీకాలు తీసుకోవాలని తెలిపారు .ఆరోగ్య సిబ్బంది. ఆశ కార్యకర్తలు నిర్దేశించిన సమయంలో డ్యూ లిస్ట్ నిర్వహించి ప్రణాళిక ప్రకారం బుధవారం , శనివారం చిన్నపిల్లకు, గర్భిణి స్త్రీలకు వ్యాక్సిన్ అందించాలని సూచించారు. ఇది వేసవి కాలం కావడంతో ఎట్టి పరిస్థితులలో ప్రతి సబ్ సెంటర్ లో కార్నర్ నిర్వహించి ప్రజలు అందరికీ తప్పనిసరిగా ద్రావణం గురించి అవగాహన కల్పించాలి అని అన్నారు. ఈ కార్యక్రమం లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ అఫీజా , పి హెచ్ ఎన్ జ్యోతి , హెచ్ ఈ ఓ భూమయ్య, ఆరోగ్య పర్యవేక్షకుడు ప్రసాద్ పాల్గొన్నారు.

# వరి కోయలకు నిప్పు పెట్టిన గుర్తు తెలియని వ్యక్తులు



**ముస్తాబాద్ మే 25 (జనం సాక్షి)**
ముస్తాబాద్ మండల కేంద్రంలోని గుర్తు తెలియని వ్యక్తులు వరి కొయ్యలకు నిప్పు పెట్టి వదిలి వెళ్లడంతో కాలుతూ కాలుతూ చుంచు మల్లన్న రైతు పొలం లో ఉన్న పశుగ్రాసం పూర్తిగా బూడిదయింది దానితోపాటు వ్యవసాయ మోటార్ కాలిపోయింది పైపులు కరెంటు వైర్ కాలి బూడిదైపోయింది దాదాపు 50 వేల నష్టం వాటిలినట్టు రైతు చుంచు మల్లన్న ఆవేదన వ్యక్తం చేస్తూనరు. రైతులకు వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించి వరి కొయ్య కాలు కాల్చకుండా తగు జాగ్రత్తలు మండల వ్యవసాయ అధికారులు తీసుకోవాలని రైతుల కోరుతున్నారు.

# కరీంనగర్‌లో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయాలి

## తెలంగాణ రక్షణ సేన డిమాండ్



**కరీంనగర్ టౌన్, మే 25, (జనంసాక్షి)**
కరీంనగర్ జిల్లా కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని తెలంగాణ రక్షణ సేన డిమాండ్ చేసింది. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం లోపే నగరంలో విగ్రహాన్ని ప్రతిష్ఠించాలని కోరుతూ సోమవారం తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో నగర పాలక సంస్థ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా తెలంగాణ రక్షణ సేన కరీంనగర్ బాధ్యులు గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ, ఉద్యమాలకు ఖిల్లాగా పేరుగాంచిన కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఇప్పటికీ తెలంగాణ తల్లి విగ్రహం లేకపోవడం దురదృష్టకరమని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన కరీంనగర్‌కు ప్రత్యేక గుర్తింపుగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. వచ్చే జూన్ 2న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అయినా నగరంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేసి తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని నిలబెట్టాలని తెలంగాణ రక్షణ సేన డిమాండ్ చేసింది.

# గ్రామ సమస్యలపై సమావేశాలు నిర్వహించడం లేదు

## బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి



**ముత్తారం మే 25(జనంసాక్షి)**
ముత్తారం మండలంలోని గ్రామాలలోని ప్రజలు సమస్య లతో ఇబ్బందులు పడుతుంటే మండల సర్వసభ్య సమావేశం ఎందుకు నిర్వంచడం లేదని అధికారులను ముత్తారం బిఆర్ ఎస్ మండల శాఖ అధ్యక్షుడు పోతుపెద్ది కిషన్ రెడ్డి ప్రశ్నించారు. మండలం లోని ఓడెడ్ గ్రామంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక రెండు సంవత్సరాల తర్వాత సర్పంచ్ ఎన్నికలు నిర్వహించారని సర్పంచులు ఎన్నికై 5 నెలలు గడుస్తున్న మండల సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయక పోవడం వల్ల గ్రామాలలో ప్రజలు తాగు నీటి సమస్యలు ఇతరత్రా ఇబ్బందులు పడుతున్నారని అధికారులు కూడా గ్రామాలలో పర్యటించడం లేదని ఆరోపించారు అధికారులు ఏ శాఖ కు ఎవరో అర్థం కాని పరిస్థితి నెలకొందన్నారు మండల సర్వ సభ్య సమావేశం నిర్వహిస్తే సర్పంచులు అధికార్లు గ్రామ సమస్యలపై చర్చించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఉండేదని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మండల సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

# నర్మల ఎక్కువ మానేరు ప్రాజెక్టును పట్టించుకునేది ఎవరు సిపిఐ గుంటి వేణు



**ముస్తాబాద్ మే 25( జనంసాక్షి)**
ముస్తాబాద్ మండల కేంద్రంలో పాత్రికేయ సమావేశంలో మాట్లాడుతూ నర్మల ఎగువ మానేరు ప్రాజెక్టును కాపాడాలి అని సిపిఐ డిమాండ్ఈ కార్యక్రమంలో గుంటి వేణు మీసం లక్ష్మణ్ కుర్ర రాకేష్ మాట్లాడుతూ.రాజన్న సిరిసిల్ల జిల్లాలోని చారిత్రాత్మక నర్మల ఎగువ మానేరు ప్రాజెక్టు నిర్వహణపై ప్రభుత్వం తక్షణమే దృష్టి సారించాలని సిపిఐ పార్టీ డిమాండ్ చేస్తోంది. దశాబ్దాల చరిత్ర ఉన్న ఈ ప్రాజెక్టు సరైన నిర్వహణ లేక శిథిలావస్థకు చేరుతోందని, దీనివల్ల రైతాంగం తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని పార్టీ ఆందోళన వ్యక్తం చేసింది. నర్మల వాగు నుండి వచ్చే నీరు ద్వారా పదివేల రైతులు వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు . నర్మల నుండి జిల్లెల్ల సారం పెల్లి సిరిసిల్ల వరకు కెనాల్ కాలువ ద్వారా అందించేది ఇప్పుడు ముస్తాబాద్ వరకే కొనసాగుతుంది. అక్కడి రైతులు భూమిని నమ్ముకొని తినాల్ కాల్వను నమ్ముకుని కుటుంబాలు ఎన్నో ఉన్నాయి ఆ కుటుంబాలను దృష్టిలో పెట్టుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే మానేరు చెరువులో ఉన్నటువంటి పూడికను తీసి మానేరు వాగు నుండి సిరిసిల్ల వరకు ఉన్నటువంటి కాలువలను శుభ్రపరిచి రైతందానికి నీరు అందించాలి సిపిఐ ప్రధాన డిమాండ్లువరద ఆప్రాన్ పునర్నిర్మాణం గతంలో వచ్చిన భారీ వరదలకు ప్రాజెక్టు కింది భాగంలో ఉన్న ఆప్రాన్ పూర్తిగా కొట్టుకుపోయింది. దీనివల్ల ప్రాజెక్టు పునాదులకు ముప్పు ఏర్పడే అవకాశం ఉంది. యుద్ధ ప్రాతిపదికన అత్యంత పటిష్టంగా ఆప్రాన్ నిర్మాణాన్ని చేపట్టాలని సిపిఐ కోరింది. నీటి తొట్ల నిర్మాణం ప్రాజెక్టు నుండి నీటి విడుదల సమయంలో ప్రవాహ ఉధృతిని తగ్గించడానికి అవసరమైన నీటి తొట్లను శాస్త్రీయంగా నిర్మించాలి. కాలువల ఆధునీకరణగొలుసుకట్టు కాలువలు శిథిలమైన గొలుసుకట్టు కాలువలను పునరుద్ధరించాలి. షటర్ల మరమ్మతుల చేయాలి అని అన్నారు అదేవిధంగా ముస్తాబాద్ మండలానికి దాదాపుగా పదివేల ఎకరాలకు పైగానే ఎగువ మానేరు ద్వారా నీరు అందే అవకాశం ఉంది ఈ పూడిక తీయడం మూలంగా త్రాగునీరు సాగునీరు పుష్కలంగా జల వనరులు భూగర్భ జలాలు పెరుగుతాయి అని అన్నారు .

# పెట్రోల్, డీజిల్ ధరలపై కాంగ్రెస్ వినూత్న నిరసన

## ఎన్డిఏ ప్రభుత్వ పాలనలో రోజు రోజుకీ పెరుగుతున్న పెట్రోల్, డీజిల్ ధరలకు కాంగ్రెస్ నాయకుల నిరసన: డిసిసి అధ్యక్షులు మేడిపల్లి సత్యం



**కరీంనగర్ బ్యూరో, మే 25 (జనంసాక్షి) :** ఎన్డిఏ ప్రభుత్వ పాలనలో రోజురోజుకీ పెరుగుతున్న పెట్రోల్, డీజిల్ ధరలకు నిరసనగా యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ముత్యం శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం కరీంనగర్ ఇందిరా చౌక్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమానికి చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డా. మేడిపల్లి సత్యం, కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసయ్య లతో పాటు పలువురు కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా నేతలు ఆటో రిక్షాకు తాడు కట్టి లాగుతూ వినూత్న రీతిలో నిరసన తెలిపారు. బీజేపీ ప్రభుత్వ విధానాల వల్ల పెట్రోల్, డీజిల్ ధరలు విపరీతంగా పెరిగి సామాన్యుడి బతుకు భారమైందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం మాట్లాడుతూ... కేంద్రంలోని ఎన్.డి.ఎ నేతృత్వంలోని నరేంద్ర మోడీ సర్కార్ నెల రోజుల్లోనే నాలుగు సార్లు పెట్రోల్ డీజిల్ ధరలు పెంచి సామాన్యులకు మానసిక క్షోభకు గురి చేస్తున్నారని, బిజెపి కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వల్ల నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, దీంతో పేద, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఇది నిజంగా సిగ్గుపడవలసిన విషయమని, ధరల్లో పెద్దగా హెచ్చు తగ్గులు లేకున్నప్పటికీ, గత యూపీఏ హయాంలో బ్యారెల్ ధర ఇంతకంటే ఎక్కువగా ఉన్నప్పటికీ సామాన్యులకు ఆర్థిక భారం పడకుండా సరసం అయిన ధరకే పెట్రోల్, డీజిల్ ఇంధనం పేద సామాన్యులకు అందించిన చరిత్ర ఉందని అన్నారు. కానీ నేడు అసమర్థ బీజేపీ ప్రభుత్వ పాలనలో రూపాయి విలువ పతనానికి చేరి దానివల్ల పెట్రోల్ డీజిల్ ధరలను పెంచి సామాన్యులపై ఆర్థిక భారాన్ని మోపుతున్నారని ఇప్పటికైనా పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని లేనిపక్షంలో దేశవ్యాప్తంగా కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ నాయకత్వంలో, రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు ఫహద్, అసెంబ్లీ అధ్యక్షులు పంజాల కృపా సాగర్, ఉప్పరి విశాల్, కార్పొరేటర్లు వరాల నరసింగం, పడాల శ్రీజ అజయ్, గుమ్మడి రాజకుమార్, పర్వతం మల్లేశం, నాయకులు కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, పులి ఆంజనేయులు గౌడ్, రజిత రెడ్డి, కుంభాల రాజ్ కుమార్, అబ్దుల్ రెహమాన్, ఆశిష్ గౌడ్, ఆమేర్, పెంట శేఖర్, ఎట్టం వేణు తదితరులు పాల్గొన్నారు.




## కరీంనగర్ లో విధులు బహిష్కరించిన

# న్యాయవాదులు

**కరీంనగర్ లీగల్, మే 25 (జనంసాక్షి):** న్యాయవాది ఖాజా మొయినోద్దీన్ ను అతి దారుణంగా హత్య చేసినందుకు నిరసనగా సోమవారం కరీంనగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించారు. అనంతరం కోర్టు ఎదుట నిరసన కార్యక్రమము చేపట్టారు. వెంటనే నిందితులకు కఠిన శిక్ష విధించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు గడ్డం లక్ష్మణ్, జనరల్ సెక్రటరీ చంద్రపాటి కిరణ్ కుమార్ , మాజీ అధ్యక్షులు లింగంపల్లి నాగరాజు, కార్యవర్గ సభ్యులు బంద శివకుమార్, సుంకె దేవ కిషన్, బెజ్జంకి శ్రీకాంత్, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.



## అన్నవరం - వైజాగ్ ప్రత్యేక తీర్థయాత్ర టూర్ ప్యాకేజీకి శ్రీకారం

**కరీంనగర్, మే 25, (జనంసాక్షి)** ప్రయాణికులు, భక్తుల సౌకర్యార్థం కరీంనగర్-1 డిపో ఆధ్వర్యంలో రాజధాని ఏసీ బస్సుతో ప్రత్యేక తీర్థయాత్ర టూర్ ప్యాకేజీని ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ ఐ. విజయ మాధురి తెలిపారు.ఈ ప్రత్యేక యాత్ర బస్సు ఈ నెల 27వ తేదీ బుధవారం సాయంత్రం 4 గంటలకు కరీంనగర్ బస్టాండ్ నుంచి బయలుదేరనుంది. టూర్లో భాగంగా అన్నవరం, సింహాచలం, పిఠాపురం, వైజాగ్ బీచ్, ద్వారక తిరుమల ప్రాంతాలను సందర్శించే అవకాశం కల్పించారు. దర్శనాల అనంతరం ఈ నెల 29వ తేదీ శుక్రవారం రాత్రికి కరీంనగర్ చేరుకుంటుందని తెలిపారు.ఈ టూర్ ప్యాకేజీకి పెద్దలకు రూ.4500, పిల్లలకు రూ.3400గా ఛార్జీలు నిర్ణయించినట్లు పేర్కొన్నారు. ఆసక్తి గల ప్రయాణికులు 73828 49352, 99592 25920, 80746 90491 నంబర్లను సంప్రదించి సీట్లు బుక్ చేసుకోవాలని డిపో మేనేజర్ కోరారు.



## భీమన్నను దర్శించుకున్న కేటీఆర్ తనయుడు హిమన్షు

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మే 25 (జనంసాక్షి)** వేములవాడ శ్రీ భీమేశ్వర స్వామిని సోమవారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తనయుడు హిమన్షు స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న హిమాన్షు స్వామివారికి కోడె మొక్కులు చెల్లించిన అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు అనంతరం ఆలయ అర్చకులు వేదొక్త ఆశీర్వచనం చేయగా ఆలయ ఈవో రమాదేవి స్వామివారి ప్రసాదాలు అందజేశారు. హిమాన్షు ఆలయానికి వచ్చిన విషయం తెలుసుకున్న భక్తులు, అభిమానులు ఆయనతో ఫోటోలు దిగేందుకు ఎగబడ్డారు. ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని యువతి మృతదేహం



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మే 25 (జనంసాక్షి)** వేములవాడలోని తిప్పాపూర్ బస్టాండ్ సమీపంలో గుర్తు తెలియని మహిళ మృతదేహం సోమవారం కనిపించింది. పట్టణ సిఐ వీరప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం ఉదయం బస్టాండ్ సమీప ప్రాంతంలో మహిళ మృతదేహం గమనించమన్నారు. మృతురాలి వయస్సు సుమారు 25 నుండి 30 సంవత్సరాల మధ్య ఉండవచ్చున్నారు.ఆమె ప్రాథమిక విచారణలో ఎండ తీవ్రత కారణంగా వడ దెబ్బ తగిలి మృతి చెంది ఉండవచ్చని తెలిపారు. మృతురాలి గూర్చి ఎవరైనా సమాచారం తెలిస్తే వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్లో ఈ నెంబర్ ను 8712656413 సంప్రదించాలన్నారు.

## గన్నేరువరం మండలం వివో ఎలా యూనియన్ ఆధ్వర్యంలో చెవిలో పువ్వు పెట్టుకొని నిరసన



**గన్నేరువరం, మే 25 (జనంసాక్షి):** తెలంగాణ ఐకెపి వివో ఎలా సమస్యల పరిష్కారం కొరకు గన్నేరువరం మండల కేంద్రంలో సోమవారం శ్రీలక్ష్మీనరసింహ స్వామి మండల సమైక్య భవనం ముందు గన్నేరువరం మండలం వివో ఎలా యూనియన్ ఆధ్వర్యంలో చెవిలో పువ్వు పెట్టుకొని నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గన్నేరువరం మండల ఐకెపి వివో ఎలా అధ్యక్షులు బుర్ర శ్రీధర్ గౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జాయింట్ యాక్షన్ కమిటీ జేఏసీ ఆధ్వర్యంలో ఈనెల 18వ తేదీ నుంచి శాంతియుత సమ్మె చేపట్టడం జరుగుతుంది అని, ప్రభుత్వం వచ్చి మూడు సంవత్సరాలైనా కూడా వివో ఎలా వేతన పెంపుదల చేయడం లేదు, శ్రమదోపిడికి గురవుతున్నాము అని తెలపడం జరిగింది. ప్రభుత్వం తన మేనిఫెస్టో పెట్టిన విధంగా ప్రతి వివో 20వేల రూపాయలు కనీస వేతనం ఇవ్వాలని, హెచ్ఆర్ పాలసీవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని గన్నేరువరం మండల వ్యాప్తంగా సమ్మె చేస్తున్నామని ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి వివో ఎలా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివో ఏల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర శ్రీధర్, మండల కార్యదర్శి వడ్లకొండ పద్మ, కోశాధికారి నల్ల శ్రీజ, ఉపాధ్యక్షులు బుర్ర సంపత్, వివిధ గ్రామాల వివోఏలు పాల్గొనడం జరిగింది.

# పర్యావరణ పరిరక్షణపై ప్రదర్శనలు



**ఉమ్మడి మేడిపల్లి, మే 25 (జనంసాక్షి):** ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా జాతీయ హరితదళం మరియు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఆధ్వర్యంలో పర్యావరణ అవగాహన కార్యక్రమాల్లో భాగంగాభీమారం మండలం వెంకట్రావుపేట లోని పి ఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం రోజు పర్యావరణం పరిరక్షణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన విద్యార్థులు ప్రదర్శించిన పాటలు,నృత్యాలు చేసి , నాటికలు,చిత్రలేఖనం ఆలోచింప జేసే విధంగా ఉండి అందరినీ ఆకట్టుకున్నాయి.విద్యార్థులకు జాతీయ హరిత దళం తరఫున ప్రశంసా పత్రాలు, బహుమతులను ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి అందజేశారు.జిల్లా జాతీయ హరితదళం కోఆర్డినేటర్, పర్యావరణ విద్యా అంబాసిడర్ మచ్చ రాజశేఖర్ మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడటం మనందరి బాధ్యత అని మొక్కలు నాటడం,ప్లాస్టిక్ నిషేధం,నీరు-విద్యుత్ పొదుపు చేయడం ద్వారా పర్యావరణాన్ని కాపాడుకోవచ్చని,ప్రపంచం ఎదుర్కొంటున్న పర్యావరణ సమస్యలు విద్యార్థులు గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి విద్యార్థులచే ప్లాస్టిక్ వాడమని ,చెట్లు నాటుతామని, పర్యావరణాన్ని కాపాడుతామని ప్రతిజ్ఞ చేయించారు, పాఠశాల అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ శ్రీమతి పల్లి స్వప్న మాట్లాడుతూ మా వంతు ప్రయత్నంగా ఊరిలో ఈ మధ్య జరిగే అన్ని ఫంక్షన్ లకు స్టీల్ ప్లేట్స్ ,గ్లాస్ లు వాడుతున్నమని గ్రామంలో అందరం కలిసికట్టుగా పర్యావరణ పరిరక్షణకు పాటుపడుతామని తెలిపారు.కార్యక్రమంలో పాఠశాల హరిత దళ ఇంచార్జీ గంగాధర్ ఉపాధ్యాయులు రాజగోపాల్ రెడ్డి ,రత్నాకర్,రాజమల్లయ్య, ,రాజేష్,కిషోర్ ,కనకయ్య లు పాల్గొన్నారు.

# కార్మికుల శ్రేయస్సు దృష్టిలో ఉంచుకొని కార్మికుల పని వేళల్లో సవరణ..

## నగరపాలక సంస్థ మేయర్ మహంకాళి స్వామి..



**గోదావరిఖని, జనంసాక్షి:**
ఎండ తీవ్రత దృష్ట్యా కార్మికుల శ్రేయస్సు దృష్టిలో ఉంచుకొని పారిశుద్ధ్య కార్మికుల పని వేళలు సవరిస్తున్నట్లు రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి తెలిపారు.ఎండ బారిన పడకుండా నగరపాలక సంస్థ పారిశుద్ధ్య కార్మికులు ఉదయం 11 గంటల కల్లా విధులు ముగించాలని అన్నారు. ఇటీవల వడదెబ్బ బారిన పడి ప్రజలు అస్వస్థత గురవడం, వరుస మరణాలు సంభవిస్తుండడంతో ఎంఎల్ఎ ఎంఎస్ రాజ్‌ఠాకూర్ పరిస్థితి సమీక్షించి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించిన నేపధ్యంలో ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు తెలిపారు. పారిశుద్ధ్య విభాగానికి సంబందించిన సిబ్బంది అందరూ ఉదయం 4.00 గంటలకు విధులకు హాజరై ఉదయం 11.00 గంటలకు విధులు ముగించుకొని ఇంటికి వెళ్లిపోవాలని సూచించారు. విధి నిర్వహణలో ఉన్నప్పుడు కూడా వడదెబ్బ బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.ఎండ తీవ్రత తగ్గేంత వరకు ఈ పని వేళలు అమల్లో ఉంటాయని అన్నారు. వడ దెబ్బ బాధితులకు తక్షణ వైద్య సహాయం అందించేందుకు ఆసుపత్రి సిబ్బంది సదా సిద్దంగా ఉండాలని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి కోరారు.ఇటీవల ఎండల తీవ్రతతో వడదెబ్బ బారిన పడి ప్రజలు అస్వస్థత గురవడం,వరుస మరణాలు సంభవిస్తున్న నేపధ్యంలో మేయర్ సోమవారం ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి వడదెబ్బ బాధితులకు అందిస్తున్న సేవలను పరిశీలించారు.వార్డులలో తిరుగుతూ రోగులతో మాట్లాడి అనంతరం వైద్యులతో సమీక్షించారు.

వైద్యులు ఉదయం 10 గంటల నుంచి 12 వరకు మాత్రమే ఆసుపత్రిలో ఉంటున్నారని, వివిధ విభాగాల అధిపతులు అందుబాటులో ఉండడం లేదని రోగులు ఫిర్యాదు చేశారు. నీటిని శుద్ధి చేసే యంత్రాలు చాలాచోట్ల ఫ్యాన్లు , కూలర్లు పని చేయడం లేదని, ఐసియు, అత్యవసర వార్డులలో ఎ సిలు పని చేయడం లేదని తెలిపారు.కాగా కొత్తగా 10 కూలర్లు , 20 ఫ్యాన్లు ఏర్పాటు చేయవలసిన అవసరం ఉందని వైద్యులు తెలిపారు. వడదెబ్బ ప్రభావాన్ని తగ్గించడానికి స్ప్రింక్లర్‌లు లేవని అన్నారు.ఎంఆర్‌ఐ స్కానింగ్ అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.కొన్ని రకాల మందులు ప్రభుత్వం నుండి సరఫరా కాకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో బయట కొనుక్కోవాలని సూచిస్తున్నట్లు వైద్యులు తెలిపారు.మేయర్ స్పందిస్తూ వైద్య సేవలు మెరుగుపరచడానికి ఆసుపత్రికి అవసరమైన వాటి గురించి లిఖిత పూర్వకంగా ఇస్తే ఎం ఎల్ఎ, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.మునిసిపల్ కార్పొరేషన్ నుండి అందించవల్సిన సేవలను తప్పనిసరిగా ఇస్తామని అన్నారు.ఆసుపత్రిలో అత్యవసరమైన చోట టవర్,ఎసిలు ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించాలని అన్నారు.ఫోన్ కాల్స్‌కు వైద్యులు స్పందించాలని అన్నారు.వడదెబ్బ నుంచి ఉపశమనం కల్గించే ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఆసుపత్రితో పాటు అన్ని ఆరోగ్య కేంద్రాల్లో అందుబాటులో ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు.ప్రత్యేక ఎసి గదులు, అంబులెన్స్ అందుబాటులో ఉండాలని అన్నారు.ప్రభుత్వ ఆసుపత్రి ఆర్ఎంఓ రాజు, వైద్యులు అశోక్, అజయ్, స్వప్నలత తదితరులు ఉన్నారు.



## అరసం నేత ఏటుకూరి ప్రసాద్ మృతికి సంతాపం

### నివాళులు అర్పించిన ప్రజాసంఘాల నాయకులు

**గోదావరిఖని, జనంసాక్షి:**
అభ్యుదయ రచయితల సంఘం (అరసం) నేత, ప్రముఖ సాహితీవేత్త, మార్క్సిస్టు సాహితీ మార్గదర్శి, విశాలాంధ్ర, నవచేతన పబ్లిషింగ్ సంస్థల సంపాదకులు డాక్టర్ ఏటుకూరి ప్రసాద్ శనివారం రాత్రి అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు.ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన అంతిమయాత్ర సందర్భంగా ఆయన పార్థివ దేహంపై అరుణ పతాకం కప్పి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. నివాళులర్పించిన వారిలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, తెలంగాణ ప్రజా నాట్య మండలి రాష్ట్ర కార్యదర్శి పల్లె నరసింహ, ఉపాధ్యక్షులు కన్నం లక్ష్మినారాయణ, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు మారుపాక అనిల్‌కుమార్, ప్రజాసంఘాల నాయకులు ఉన్నారు.ఆయన మృతికి నాయకులు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తూ విప్లవ జోహార్లు అర్పించారు.



## అఖిల భారత రైతుకూలి సంఘం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి..

### - జిల్లా అధ్యక్షులు మేరుగు చంద్రయ్య..

అంతర్గాం, జనంసాక్షి:
మండలంలోని పెద్దంపేట్ గ్రామంలో ఏఐకేఎంఎస్ 4వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు మేరుగు చంద్రయ్య పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా సోమవారం కరపత్రాలు విడుదల చేశారు.ఏఐకేఎంఎస్ నాయకులు మేరుగు చంద్రయ్య, కొల్లూరి మల్లేష్ మాట్లాడుతూ ఈ మహాసభలో రైతుకూలీల ప్రతినిధులందరు అధిక పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు.అదేవిధంగా ప్రస్తుతం రైతులు ఐకెపి సెంటర్ల వద్ద పడగాలులు, అకాల వర్షాలు పడతాయని భయాందోళనలకు గురవుతున్నారని, రైతులు నష్టపోకుండా ధాన్యాన్ని యుద్ధ ప్రాతిపాదికన వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.మద్దతు ధర ప్రకటించిన కేంద్రం కొనుగోలుకు నిధులు కేటాయించకపోవడంతో రైతులు క్వింటాలుకు 600 నుంచి 800 రూపాయలు నష్ట పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలిని, విద్యుత్, విత్తనచట్టం 2025ను రద్దు చేయాలని, ఉపాధి కూలీల కోసం చేసిన విబి జీ రాం జీ చట్టాన్ని రద్దు చేయాలని,దళారులను కట్టడిచేసి ప్రభుత్వమే బ్యాంకుల ద్వారా రైతు పెట్టుబడికి తగిన నిధులను అందజేయాలని డిమాండ్ చేశారు.మహాసభలకు ప్రారంభోపన్యాసకులుగా సీనియర్ జర్నలిస్టు కోలా లక్ష్మణ్, ముఖ్య వ్యక్తులుగా ఏఐకేఎంఎస్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు వి.కోటేశ్వరరావు, రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్షపతి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న, సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి కే.రాజన్న తదితరులు హాజరవుతారని చంద్రయ్య పేర్కొన్నారు.ఈ నెల 31న పెద్దంపేట్ గ్రామంలో జరుగు మహాసభలను జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ నాయకులు ఐ.రాజేశం, గుండేటి మల్లేశం, దోనూరి రాజమౌళి,కే.లింగమూర్తి, పైడిపెల్లి రమేష్, కోడిపుంజుల భూమేష్, గుండు రాజయ్య, తూళ్ల గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ కమిషనర్ అరుణశ్రీని విధుల నుంచి తొలగించాలి

### - మునిసిపల్ పారిశుద్ధ్య కాంట్రాక్టు కార్మికులకు న్యాయం చేయాలి..

### - జేపీసీ నాయకుల డిమాండ్..

**గోదావరిఖని, జనంసాక్షి:**
మున్సిపల్ కాంట్రాక్ట్ పారిశుద్ధ్య కార్మికు రాలు గాజనవేణ మల్లమ్మ వడదెబ్బతో చనిపోయింది. దానికి కారణమైన రామ గుండం మున్సిపల్ కమిషనర్ అరుణశ్రీని విధుల్లోంచి తొలగించి మల్లమ్మ కుటుంబా నికి 20 లక్షల రూపాయల నష్టపరహారం చెల్లించాలని, కార్మికులపై పనిభారాలను తగ్గించి, కార్మికులకు రక్షణ కల్పించాలని సోమవారం మున్సిపల్ కార్పొరేషన్ పారిశు ద్ధ్య కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో కార్మికులు విధులను బహిష్క రించి మెరుపు సమ్మె చేశారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమారస్వామి, నడిపెల్లి మురళీ ధర్ రావు (టిఆర్ఎస్ అనుబంధ మున్సిపల్ యూనియన్ గౌరవాధ్యక్షులు), ఎంఏ గౌస్ (ఏఐటీయూసీ అనుబంధ యూనియన్ నాయకులు), సమ్మెకు మద్దతు తెలిపిన 41వ డివిజన్ కార్పొరేటర్ మార్కాపురి సూర్య మాట్లాడుతూ ఈనెల 21వ తారీఖున విధులు నిర్వహిస్తున్న క్రమంలో వడదెబ్బకు గురై గాజులవేన మల్లమ్మ చనిపోయిందని..ఆమె చావుకు కారణం కమిషనర్ అరుణ శ్రీ అని,అందుకు బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని ఉదయం 11 గంటలకు ఇండ్లకు పంపించి కార్మికులను రక్షించాల్సిన కమిషనర్ సమయపాలన లేకుండా కార్మికులతో పనిచేయించడం వల్ల కార్మికులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారని అన్నారు.అంతేకాకుండా చీపుర్లు, చెప్పులు, కొబ్బరి నూనె, సబ్బులు, తట్టలు, పారలు, బ్లౌజులు, మాస్కులు ఇవ్వకుండా పనులు చేయిస్తున్నారని అన్నారు.ఈ సమస్యల పరిష్కారం కోసం జేఏసీగా అనేకసార్లు కమిషనర్‌ను కలిసి వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ వాటిని పట్టించుకోకుండా చెత్తబుట్టలో పడేసారని అన్నారు.కమిషనర్ నిర్లక్ష్యం,నిరంకుశత్వం వల్ల ఒక నిండు ప్రాణం బలైందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నుండి ఎం.రామాచారీ, కిషన్‌నాయక్, గుంజ రమణ, రామలక్ష్మి, రేణికుంట్ల సారయ్య, పాముకుంట్ల సునీత, బోయిని రవీందర్, తోటపెల్లి శేఖర్, శోభన్, మద్దికుంట శ్రీకాంత్, కావటి సాగర్, ఓర్సు రమాదేవి, కౌసల్య, టిఆర్ఎస్ అనుబంధ యూనియన్ నుండి వేల్పుల రాయమల్లు, రొడ్డ రాజేందర్, రమేష్, రూప, రవి, నర్సయ్య, పద్మ, లత, ముంతాజ్ లతోపాటు సుమారు 400 మంది కార్మికులు ఈ మెరుపు సమ్మెలో పాల్గొన్నారు.

## కార్మికులకు పనిముట్లు కల్పించడంలో సింగరేణి విఫలం..



**గోదావరిఖని, జనంసాక్షి:**
స్థానిక ఐఎఫ్‌టియూ కార్యాలయంలో రామగుండం రీజియాన్ కమిటీ సమావేశం సోమవారం నిర్వహించారు.ఈ సమావేశానికి జీఎల్‌బీకేఏస్-ఐఎఫ్‌టీయూ రీజియాన్ ప్రధాన కార్యదర్శి ఈ.రామకృష్ణ. ఆర్‌జీ-1 డివిజన్ అధ్యక్షులు ఎస్.ప్రసాద్ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉత్పత్తిలో భాగమైన అండర్‌గ్రౌండ్ కార్మికులకు పనిముట్లులేక తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.3 నెలల నుండి కోల్‌కట్టర్ కార్మికులు, సపోర్ట్ కార్మికులు, లైన్మెన్ కార్మికులు పనిముట్లు లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు.సపోర్టు చేయడానికి దిమ్మలు కట్టడానికి తుంటా లేకపోవడం,కోల్‌కట్టర్ కార్మికులకు డ్రిల్ బిట్లు ఇవ్వకపోవడం,లైన్‌మెన్ కార్మికులకు డాగ్‌నీల్స్ ఇవ్వకపోవడం తదితర పనిముట్టు ఇవ్వకపోవడంతో కార్మికులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు.ప్రతి సంవత్సరం కార్మికులు సాధిస్తున్న లాభాలలో సంక్షేమం కోసం రూ.200 కోట్లు నిధులు కేటాస్తున్నారన్నారు. అట్లాగే ఎస్‌డీఎల్, ఎల్‌హెచ్‌డీ యంత్రాలకు పనిముట్లు లేకపోవడం,వున్న యంత్రాల లైఫ్ అయిపోయిందని దీనితో కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని వారు ఆరోపించారు.రామగుండం రీజియన్ అధ్యక్షులు,అశోక్, కోశాధికారి గుండేటి మల్లేశం, దుర్గయ్య,రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక లో " మై ప్లేట్ ఫర్ ది డే "కార్యక్రమం

**మల్లాపూర్,మే25(జనంసాక్షి)**
మండల కేంద్రం లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో మరియు అంగన్వాడీ కేంద్రం లో డాక్టర్ వాహిని మరియు ఐ.సీ.డీ.ఎస్ సూపర్వైజర్ లు శంకరమ్మ మరియు తేజస్విని ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళికలో భాగంగా ఎనిమిది రకాల పోషకాలతో "మై ప్లేట్ ఫర్ ది డే " గా తీసుకోవాలని అవగాహన కల్పించడం జరిగింది. మరియు ఆరోగ్య ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమం లో అంగన్వాడి టీచర్లు వసంత,ఇందిర,గంగా భవాని,రాధ, వసంత,రాధ, ఏడవ వార్డు సభ్యురాలు అల్లె లత తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ విగ్రహం సుందరీకరణ కోసం కమిషనర్ ను కలిసిన తెలుగుదేశం నాయకులు

**కరీంనగర్ అర్బన్, మే 25 (జనంసాక్షి) :**
తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 103వ జయంతి ఈ నెల 28 గురువారం రోజు ఉన్నందున సుందరీకరణ పనులు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని అధ్యక్షులు పంచ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం అధ్యక్షులు పంచ శ్రీనివాస్ రెడ్డి, టీడీపీ నాయకులతో కలిసి మాట్లాడుతూ... మానేరు బ్రిడ్జి వద్ద హైదరాబాద్ రోడ్డ లో గల ఎన్టీఆర్ విగ్రహానికి సుందరీకరణ, పరిశుద్ధ పనులు చేయించాలని కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ ని కలిసి విజ్ఞాపన పత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి దామెర సత్యం, సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ ఆవునూరి దయాకర్ రావు, ఐటిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎర్రవెల్లి రవీందర్, పార్లమెంట్ ఉపాధ్యక్షులు సందబోయిన రాజేశం, నగర మాజీ అధ్యక్షులు రొడ్డ శ్రీధర్, పార్లమెంట్ మాజీ అధికార ప్రతినిధి లొంక భాస్కర్ శర్మ తదితర నాయకులు పాల్గొన్నారు.





# విలాసాగర్ చెరువులో నల్లమట్టి తవ్వకాలపై బీజేపీ నాయకుల పరిశీలన

**బోయిన్ పల్లి మే 25 (జనంసాక్షి)**
బోయిన్ పల్లి మండలంలోని విలాసాగర్ పెద్ద చెరువులో జరుగుతున్న నల్లమట్టి తవ్వకాలు, రవాణాపై బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు ఎడపల్లి పరశురామ్ నాయకత్వంలో స్థల పరిశీలన చేపట్టారు. ప్రభుత్వం ఇచ్చిన అనుమతులకు విరుద్ధంగా అధిక మొత్తంలో మట్టి తరలింపు, అనుమతించిన లోతుకంటే ఎక్కువగా తవ్వకాలు జరుగుతున్నట్లు గుర్తించినట్లు తెలిపారు. అనుమతి లేని వాహనాలతో మట్టి రవాణా జరుగుతోందని ఆరోపించారు. విషయం పై అధికారులకు, పోలీసులకు ఫిర్యాదు చేసి కాంట్రాక్టర్‌తో పాటు అక్రమ రవాణాలో పాల్గొన్న వాహనాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అక్రమాలు అరికట్టకపోతే ప్రజల తరపున పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ ఉదారి నరసింహాచారి, మాజీ మండల అధ్యక్షుడు గుడి రవీందర్ రెడ్డి, మెరుపుల గంగాధర్ గౌడ్, రాజేంద్రప్రసాద్, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళల అభివృద్ధికి పెద్ద పీట వేస్తున్న తెలంగాణ ప్రజా ప్రభుత్వం

**వివో సంఘ సంఘ భవనాలు ప్రారంభోత్సవం- హాజరైన ఏఎంసీ చైర్మన్ కొమ్మిశెట్టి విజయ, తిరుపతి తాసిల్దార్ మారుతి రెడ్డి, ఎంపీడీవో రాజేందర్, ఏపీఎం జయసుధ**

**గంభీరావుపేట మే 25( జనంసాక్షి ):**
ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా, వివో సంఘభవనాల ప్రారంభోత్సవం నిర్వహించారు అందులో భాగంగాసోమవారం గంభీరావుపేట మండలంలోని నర్మలతో పాటు మండలంలోని మహిళా వివో సంఘ భవనాలు ప్రారంభోత్సవం నిర్వహించారు అనంతరం మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం మేరకు మండల కేంద్రంలో సంఘ భవనాలు నిర్మాణం చేయడానికి మంజూరు ఇచ్చారని అందులో భాగంగా ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారికంగా ఆన్లైన్ ద్వారా ఒకవైపు సంఘాలను ప్రారంభిస్తూ మండల కేంద్రాల్లో వివిధ గ్రామాలకు మంజూరు ఇచ్చిన గ్రామాల్లో వివో సంఘ భవనాలకు ప్రారంభోత్సవాలు నిర్వహించాలని ఆదేశాల మేరకు ప్రారంభోత్సవాలు చేయడం జరిగిందని వివరించారు.సర్పంచులు స్థానిక మహిళ వివో అధ్యక్షులు మరియు సీసీలు ఏపిఎం లా ఆధ్వర్యంలో శంకుస్థాపన చేయడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మారుతి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హమీద్,రెడ్డి తో పాటు, సీసీలు, కాంగ్రెస్ నాయకులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు





## తహసిల్దారుకు వివోఏ ల వినతి

**శంకరపట్నం మే 25 (జనంసాక్షి):**
శంకరపట్నం మండల తహసీల్దార్ కార్యాలయంలో తెలంగాణ ఐకేపీ వీవోఏస్ ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులు డిప్యూటీ తహసీల్దార్ ఖాదర్ కు వినతిపత్రం సమర్పించారు. రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టనున్న సమ్మె, నిరసన దీక్షల గురించి అధికారులకు ముందస్తుగా సమాచారం అందించారు. తాము ఐకేపీ (సెర్ప్) పరిధిలో వీవోఏలుగా విధులు నిర్వహిస్తున్నామని,వీవోఏల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ ఐకేపీ వీవోఏస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ నెల 27న శంకరపట్నం మండల సమాఖ్య కార్యాలయం ఎదుట దీక్షా శిబిరం, నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి అనుమతి ఇవ్వడంతో పాటు శాంతియుతంగా నిర్వహించుకునేలా సహకరించాలని తహసీల్దార్‌ను కోరారు.ఈ సందర్భంగా తమ ప్రధాన డిమాండ్లను వెల్లడించారు. వీవోఏలకు కనీస వేతనంగా నెలకు రూ.18 వేల జీతం ఇవ్వాలని, సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన వీవోఏలకు సీసీ/క్యూఓటీపీ పదోన్నతులు కల్పించాలని, సాధారణ మరియు ఆరోగ్య బీమా కింద రూ.20 లక్షల వరకు సౌకర్యం కల్పించాలని కోరారు. విధుల నిర్వహణకు ట్యాబ్ సౌకర్యం అందించడంతో పాటు జీఓ నెం.5850 అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షురాలు గుర్రం స్వరూప, కార్యదర్శి బి. వసంత, కోశాధికారి దేవునూరి రాజమణి, తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ కుమారుడు హిమంషు కేజీ టు పీజీ ప్రాంగణాన్ని సందర్శన..

**గంభీరావుపేట మే 25 (జనం సాక్షి );**
రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లోని కేజీ టు పీజీ ప్రాంగణాన్ని కేటీఆర్ కుమారుడు హిమంషు సోమవారం రోజు సందర్శించారు, ప్రాంగణంలో అంగన్వాడి సెంటర్లు, డిగ్రీ పీజీ కాలేజ్ వసతులు, డైనింగ్ హాల్, ప్రైమరీ స్కూల్ గల వసతులు, తెలంగాణలోని మొట్టమొదటి కేజీ టు పీజీ ప్రాంగణాన్ని చూసి చాలా బాగుందని అన్నారు వారి వెంట మాజీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య,సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు, బాలరాజ గౌడ్, దమ్మన్నపేట సర్పంచ్, చంద్రశేఖర్ రెడ్డి, , ఉప సర్పంచ్, కమలాకర్ రెడ్డి, వార్డు సభ్యులు,వివిధ మాజీ మండల అధ్యక్షులు, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు, మాజీ మార్కెట్ డైరెక్టర్లు, టౌన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు ఉన్నారు



# తాగునీటి అవసరాలకై చేతి పంపుల మరమ్మత్తులు

**ముత్తారం మే 25(జనంసాక్షి )**
పెద్దపెల్లి జిల్లా ముత్తారం మండలంలోని ఓడేడ్ గ్రామంలో వేసవికాలంలో తాగునీటి ఎద్దడిని నివారించేందుకు సోమవారం గ్రామ సర్పంచ్ పోతిపెద్ది కవిత కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో చేతి పంపుల మరమ్మత్తు పనులు చేపట్టారు.వేసవి కాలం కావడంతో,ఓడేడ్ గ్రామంలో నీటి కొరత ఏర్పడకుండాచర్యలు చేపట్టారు.గ్రామ సర్పంచ్ కవిత కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు, ప్రజలకు నిరంతరాయంగా తాగునీరు అందేలా చూసేందుకు గ్రామంలోని చేతి పంపులను మరమ్మత్తు చేశారు.ఈ మరమ్మత్తు పనులతో ప్రజలకు ఆరోగ్యకరమైన తాగునీరు అందుతుందని భావిస్తున్నారు.ఈ కార్యక్రమాలలో గ్రామ ఉపసర్పంచ్ దాసరి ప్రశాంత్,గ్రామ పంచాయతీ కార్యదర్శి బుర్ర రాజేందర్,పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మైదంబండలో మహిళా సంఘం భవన నిర్మాణానికి శంకుస్థాపన

**ముత్తారం మే 25(జనంసాక్షి )**
ముత్తారం మండలం మైదం బండ గ్రామంలో మహిళా సంఘ భవన నిర్మాణానికి సర్పంచ్ బియ్యాని శివకుమార్ సోమవారం శంకుస్థాపన చేశారు. ప్రభుత్వం వెలుగుబాట వీవో సభ్యులకు భవనం నిర్మించుకోవడానికి రూ.10 లక్షలు మంజూరు చేసింది. కాగా సర్పంచ్, పాలకవర్గ సభ్యులు, ఐకేపీ సిబ్బంది తో పాటు మహిళా సంఘ సభ్యులు భూమి పూజ చేశారు.మహిళా సంఘ సభ్యులు సమావేశాలు ఏర్పాటు చేసుకోవడానికి భవన నిర్మాణం చేపట్టనున్నట్లు, మహిళలు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని ఈ సందర్భంగా సర్పంచ్ శివకుమార్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పిట్టల రామస్వామి, వార్డు సభ్యులు బియ్యాని పద్మ రాజబాబు, పందుల పద్మ భాస్కర్, కలవేన నవలోక శంకర్, జక్కుల చంద్రమౌళి,ధార శంకర్, రేకుంట్ల దివ్యరాణి రాజు, యువజన కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు బియ్యాని రాజేందర్, పంచాయితీ కార్యదర్శి ఫాయాజ్ పంచాయితీ రాజ్ ఏ ఈ జగదీష్ తోపాటు వివిధ మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





## బోధన్ ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డిని కలసిన పట్టణ మండల పార్టీ అధ్యక్షులు

**బోధన్, మే 25 ( జనంసాక్షి ) :**
బోధన్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంకు దాము తో పాటు కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్, బోధన్ మండల పార్టీ అధ్యక్షులు నాగేశ్వర్ రావు, పట్టణ పార్టీ మాజీ అధ్యక్షులు పాషా, పిసిసి అధ్యక్షులు నగేష్ రెడ్డి, మాజీ అధ్యక్షులు తదితరులు ఉన్నారు.



## అట్టహాసంగా ముగిసిన చదరంగం పోటీలు

**విజేతలకు నగదు బహుమతి ట్రోఫీలు అందజేత**

**కరీంనగర్ టౌన్, మే 25,(జనంసాక్షి)**
కరీంనగర్ జీనియస్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం చైతన్య యూత్ క్లబ్ భగత్ నగర్ లో నిర్వహించిన ర్యాంకింగ్ చదరంగం పోటీలు అట్టహాసంగా ముగిసాయి. ఈ సందర్భంగా జీనియస్ చెస్ అకాడమీ వ్యవస్థాపకులు కంకటి కనకయ్య మాట్లాడుతూ చదరంగం ఆటతో మేధాశక్తితో పాటు ఏకాగ్రత పెరుగుతుందని అందుకు తల్లిదండ్రులు విద్యార్థులు చదరంగం ఆటపై మక్కువ చూపాలని అన్నారు. జీనియస్ చెస్ అకాడమీ డైరెక్టర్ సీనియర్ కోచ్ కంకటి అనూప్ కుమార్ మాట్లాడుతూ పిల్లలలో ఉన్న ప్రతిభను వెలికి తీయడం కోసమే ర్యాంకింగ్ చదరంగం పోటీలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ ఎంటర్ప్రైజెస్ మేనేజర్ శ్రీనివాస్, ఎం డి కుమారస్వామి, చైతన్య యూత్ క్లబ్ సభ్యులు పండగ నాగరాజు, కంకటి సృజన్ కుమార్, తాటి పెల్లి సతీష్ బాబు చదరంగం క్రీడాకారులు పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు. విజేతలు వీరే.గ్రూప్ ఎ విజేతలు ప్రథమ హన్షిత్, ద్వితీయ స్నితిక్ రెడ్డి, తృతీయ సంహిత జి. గ్రూపు బి ప్రథమ ఉమాంగ్ సోనీ, ద్వితీయ గాదే శివాస్, తృతీయ వాసుదేవ్ ఎం. గ్రూప్ సి ప్రథమ గుడెల్లి అబ్జుత్తు, ద్వితీయ ఆశ్రయ, తృతీయ విశ్వనాథ్. పి. విజేతలుగా నిలిచారు.

## బోరు మోటర్ ప్రారంభం..



**గంభరావుపేట మే 25 (జనంసాక్షి);**
రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని 15 వార్డు సాదబేగం ఆధ్వర్యంలో ఉపసర్పంచ్ తో కలిసి బోరు మోటర్ ప్రారంభించారు,
వారు మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా ఇక్కడి కాలనీవాసులకు త్రాగునీటి సమస్యతో బాధపడుతున్నారని తెలుసుకొని స్థానిక సర్పంచ్ ఉప సర్పంచ్ తెలియజేయడంతో స్పందించి వెంటనే బోరు మోటారు ఇప్పించారని కాలనీవాసుల తరఫున నా తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నామని తెలిపారు, ఉప సర్పంచ్ కమలాకర్ రెడ్డి మాట్లాడుతూ నీటి సమస్య ఏ వార్డులో ఉన్న మా దృష్టికి తీసుకొచ్చినట్లు అయితే తప్పకుండా వెంటనే స్పందించి త్రాగునీటి సమస్య తీరుస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హమీద్, కాలనీవాసులు శోభ ,ఖాన్ సాప్, అమీర్ ,ఇమ్రాన్ ఖాన్, రామా గౌడ్ సుధా, గ్రామపంచాయతీ సిబ్బంది నవాబ్ఉన్నారు



## మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం

### లంబాడిపల్లెలో మహిళా సంఘం భవనానికి శంకుస్థాపన..

చిగురుమామిడి మే25(జనంసాక్షి):
మహిళల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని, మహిళలను కోటీశ్వరులను చేయడమే సీఎం రేవంత్ రెడ్డి ధ్యేయమని సర్పంచ్ కాటం సంపత్ రెడ్డి తెలిపారు.లంబాడిపల్లె గ్రామంలో 10లక్షల రూపాయలతో నిర్మించనున్న వివో సంఘం భవన నిర్మాణానికి సర్పంచ్ కాటం సంపత్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాటనీ సంపత్ రెడ్డి,ఉపసర్పంచ్ నక్క ఓదెలు యాదవ్,ఎంపీడీఓ విజయ్ కుమార్,ఎంపీవో కిరణ్ కుమార్,సీసి రవి కుమార్,వార్డు మెంబర్లు జీల స్రవంతి,ఆది శ్రీకాంత్,చందబోయిన శ్రీలత, మంద లక్ష్మణ్,ఫీల్డ్ అసిస్టెంట్ బండారుపల్లి రాజు,కారోబార్ చందబోయిన పరశురాములు,గ్రామస్తులు కాటం శ్రీనివాస్ రెడ్డి,నందికొండ మల్లారెడ్డి,బోట్ల స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## విధులు బహిష్కరించిన ఖని న్యాయవాదులు..

**గోదావరిఖని, జనంసాక్షి;**
హైదరాబాద్ కు చెందిన న్యాయవాది ఖాజా మొయినుద్దీన్ ను పాశవికం గా హత్య చేయడాన్ని నిరసిస్తూ ఖని బార్ అసోసియేషన్ పిలుపు మేరకు సోమవారం న్యాయవాదులు విధులు బహిష్కరించారు.రోజు రోజుకు న్యాయవాదులపై అగత్యాలు పెరిగిపోతున్నాయని ,కారకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. న్యాయవాదుల విధుల బహిష్కరణతో కోర్ట్ లలో విధులు స్తంభించాయి,

## రైతులకు జీలుగ విత్తనాలు పంపిణీ

**కోనరావుపేట(జనంసాక్షి):**
కోనరావుపేట మండలంలోని కొలనూర్ ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో సోమవారం జీలుగు విత్తనాలను సొసైటీ చైర్మన్ సంకినేని రామ్మోహన్ రావు రైతులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొలనూర్ సొసైటీలో 300 జీలుగు బస్తాలు ఉన్నాయని వాటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.రైతు లు పెస్టిసైడ్ వాడకాన్ని తగ్గించి జీలుగు జింకు వంటి పచ్చి రొట్టెను వాడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ జలగం అరవింద్ రావు,ఉపసర్పంచ్ బాబు,కొలనూర్ క్లస్టర్ ఏఈఓ హేమాజీ , సీఈఓ గాజుల రాజేశం , డైరెక్టర్లు,రైతులు తదితరులు పాల్గొన్నారు.





## సమ్మె నోటీసు అందించిన వివోఏలు

**ఎడపల్లి, బోధన్, మే 25 ( జనంసాక్షి ) :**
తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం సోమవారం నుండి తలపెట్టిన సమ్మెకు బోధన మండల వివోఏలు సమ్మె నోటీసున ఏపీఎం సాయిలు కు అందించారు. అలాగే ఎడపల్లి మండలంలోని వివోఏలు సైతం ఐకెపి కార్యాలయం ముందు సమ్మె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వీవోఏలు పాల్గొన్నారు.

## సాలూర జిల్లా పరిషత్ పాఠశాలలో సమ్మర్ క్యాంపు ముగింపు



**బోధన్, మే 25 ( జనంసాక్షి ) :**
సాలూర మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో గత 15 రోజులుగా నిర్వహించిన సమ్మర్ క్యాంపు సోమవారంతో ముగిసింది. పాల్గొన్న విద్యార్థులందరికీ పార్టిసిపేషన్ సర్టిఫికెట్ లను గ్రామ సర్పంచ్ సొక్కం లావణ్య రవి చేతుల మీదుగా అందించారు. పిల్లలు తాము నేర్చుకున్న యోగ మరియు డ్రాయింగ్ డాన్సులు ప్రదర్శించి తమ ఉత్సాహాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారిని, ప్రధానోపాధ్యాయురాలు రాజీ మంజూష, విజయ్ కుమార్, అబ్బయ్య మరియు వేసవి శిక్షణ శిబిర వాలంటీర్స్ ప్రణీత్, భగత్, అను, తేజ,పాల్గొన్నారు

## ఆలయ అభివృద్ధి పనులక విరాళం

రామడుగు(జనంసాక్షి):
మండంలోని వెదిర గ్రామంలో బొంతలోరి హనుమాన్ దేవాలయం అభివృద్ధి కోసం భూమి దాత సుధీర్‌రావు ఆధ్వర్యంలో మూడు గ్రామాల ప్రజాప్రతినిధులతో సమావేశమయ్యారు. ఇందులో దేవాలయం ముందు రహదారి అభివృద్ధి, ఆలయ మండపం, గోపురం, ధ్వజస్తంభం నిర్మాణపనులకు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అంజన్‌కుమార్,,వెలిచాల సర్పంచ్ వీర్ల నర్సింగరావు, మాజీ సర్పంచ్ రవీందర్ రావు, మాజీ ఎంపీటీసీ వంచ మహేందర్ రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ ఎల్కపల్లి లచ్చయ్య, అమెరిశెట్టి సుధాకర్, ఉప్పు రాంకిషన్, ఉడుత శ్రీనివాస్, ఉమ్మెంతల సాగర్ రెడ్డి, జంగపెల్లి అంజయ్య, దొబ్బల మధు తదితరులు పాల్గొన్నారు

## క్రీడాకారులకు హ్యాండ్‌బాల్ అందజేత

రామడుగు(జనంసాక్షి):
సమ్మర్ క్యాంపు కార్యక్రమంలో భాగంగా యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు వార్డ్ మెంబర్ కారుపాకల నరేష్ క్రీడాకారులకు మూడు హ్యాండ్‌బాల్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత క్రీడల వైపు మరింత ఆసక్తి కనబరిచి శారీరక, మానసిక అభివృద్ధి సాధించాలనే ఉద్దేశ్యంతో ఈ సహకారం అందించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ బసర వేణి లక్ష్మణ్, ఎన్ఎస్ఎన్ఐఎస్ కోచ్ మూల వెంకటేష్, సీనియర్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులు, యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు.క్రీడలను ప్రోత్సహిస్తూ సమాజాభివృద్ధికి సహకరిస్తున్న కారుపాకల నరేష్‌కు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.